## పంట నష్టం, కూలీన ఇళ్ల బాధితులను ఆదుకోవాలి



అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినత పత్రం అందజేస్తున్న లంబాడి పోరాట సమితి నాయకులు

**కంగ్టి, మే 1, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు నీట మునిగాయని, పాత ఇండ్లు కూలిపోయాయని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రకాష్ రాథోడ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సంగారెడ్డిలో సమితి నాయకులతో కలిసి అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రం అందచేశారు.ప్రకాష్ రాథోడ్ మాట్లాడుతూ అకాలంగా కురుస్తున్న వర్షాలతో పంటలు నష్టపోయి రైతులు, ఇండ్లు కూలిపోయి ప్రజలు నానాయాతన పడుతున్నారని, బాధిత రైతులను, ప్రజలకు 50 వేల రూపాయల చొప్పున నష్టపరిహా రం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లంబాడి హక్కు ల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ రాథో డ్, బిసి సంఘం జిల్లా అధ్యక్షులు బాషా ముదిరాజన వినోద్ తదితరులు పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## ప్రమాదవశాత్తు యువకుడి మృతి



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

**చిన్నశంకరంపేట,మే1, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడు మృతి చెందిన సంఘ టన మండల పరిధిలోని అంబాజీపేటలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం...పేట పట్టణానికి చెందిన డప్పు చిన్న నర్సింలు(28), అంబాజీపేట గ్రామ శివారులోని వ్యవ సాయ బావి వద్దకు కాలకృత్యాలు తీర్చుకోవడా నికి వెళ్లి ప్రమాదవశాత్తు అందులో జారిపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య శోభ, కుమారుడు,కార్తీక్, కుమార్తె లాస్యలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మెరకు ఎస్ఐ సుభాష్‌గౌడ్ కేసున మోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామా యంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# మాంసం ఉత్పత్తిలో తెలంగాణ
# దేశంలోనే నెంబర్ వన్

### గొల్ల, కుర్మలు ఆర్థికంగా అభివృద్ధి కోసమే గొర్రెల పంపిణీ పథకం : మంత్రి హరీష్‌రావు

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** గొల్ల, కుర్మల జాతి గొప్పతానాన్ని గుర్తించి అసెంబ్లీ సాక్షిగా చెప్పిన ఏకైనాయకుడు సిఎం కెసిఆర్ అని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని బైరి అంజయ్యగార్డెన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన రెండో విడత గొర్రెల పంపిణీ అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇతర రాష్ట్రాల నుంచి మాంసాన్ని దిగుమతి చేసుకోకుండా ఇక్కడి గొల్ల, కుర్మలకే గొర్రెలు ఇచ్చి మాంసం ఉత్పతి చేయడం కోసం సిఎం కెసిఆర్ గొల్ల, కుర్మలకు రూ.11 వేల కోట్లు ఇచ్చి జాతి సంపదను పెంచుతున్నారని తెలిపారు. దేశంలో చాల రాష్ట్రాలలో గొల్ల, కుర్మలు ముఖ్యమంత్రులుగా పని చేసిన ఎక్కడ కూడా గొర్రెల పంపిణీ పథకం చేపట్టలేదన్నారు. పక్క రాష్ట్రాల నుంచి వచ్చి గొర్రెల పంపిణీ కార్యక్రమం బాగుందని మెచ్చుకుంటున్నారని తెలిపారు. మాంసం ఉత్పత్తిలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్‌గా మారిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో వినియోగించనంత మాంసాన్ని ఇక్కడ వినియోగిస్తున్నారని తెలిపారు. గొల్ల, కుర్మలను అర్థికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో సిఎం కెసిఆర్ గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు.గొల్ల, కుర్మల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అన్నారు. జిల్లాలో త్వరలోనే 17 వేల మంది లబ్దిదారులకు గొర్రెల పంపిణీ చేపట్టడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి గొల్ల, కుర్మలకు గొర్రెల యూనిట్‌ను అందజేస్తామన్నారు. జిల్లాలో 17 వేల మందికి గొర్రెల యూనిట్లు పంపిణీ చేయడానికి రూ.405 కోట్ల ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. బిజెపి నాయకులు ఢిల్లీలో అవార్డులు ఇస్తూ గల్లీలో తిడుతున్నారని మండిపడ్డారు. సూపర్‌స్టార్ రజనీకాంత్ హైదారాబాద్ అభివృద్ధిని చూసి ఆశ్చర్యపోతే బిజెపి, కాంగ్రెస్ నాయకులు మాత్రం గజినీల్లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మీ పథకంతో రాష్ట్రంలో బాల్య వివాహాలు పూర్తిగా తగ్గిపోయినాయని తెలిపారు. హైదారాబాద్‌లో గొల్ల, కుర్మల అత్మగౌరవం కోసం భవనాలు నిర్మించడం జరిగిందన్నారు. గొల్ల, కుర్మల సంస్కృతి చాల గొప్పదన్నారు. గొల్ల, కుర్మల సంక్షేమానికి పాటు పడుతున్న సిఎంకు అండగా నిలువాలన్నారు. మల్లన్న దేవాలయాన్ని ఎంతగానో అభివృద్ధి చేసుకున్నామన్నారు. సిద్ధిపేటలో గొల్ల, కుర్మల ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించమన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, జిల్లా కలెక్ట ర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకారం సంఘం చైర్మన్ పోచబోయిన శ్రీహరి యాదవ్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో జి ల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్, శిక్షణ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు మచ్చ వేణుగోపా ల్‌రెడ్డి, రాజనర్సు, గొల్ల, కుర్మల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



రెండో విడత గొర్రెల పంపిణీ అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

**మెదక్ అర్బన్, మే1 ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదాల నివారణకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, రాష్ట్ర రహదారుల ఇంజనీరింగ్ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ రమేష్‌తో కలిసి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో మాట్లాడుతూ మానవ తప్పిదాలు, రోడ్డు నిర్మాణంలో కొన్ని లోపాల వల్ల ప్రమాదాలు జరుగుతూ మృత్యువాత పడుతుండటం బాధాకరమన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను పాటించేలా చూడాలని, అధికారులు కూడా బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించిన ప్రాంతాలలో రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్, సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటివి ఏర్పాటు చేయడంతో పాటు పాటు అవసరమైన ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కోటి 71 లక్షలతో అల్లాదుర్గం, బొడ్మట్‌పల్లి జంక్షన్ వద్ద 161 జాతీయ రహదారి ఎగ్జిట్ రాంప్, మీడియన్ ఓపెనింగ్‌కు త్వరగా రీజనల్ ఆఫీసు నుండి అనుమతులు పొంది ప్రారంభించవలసిందిగా సూచించారు. నర్సాపూర్ నుండి మెదక్ వరకు 765డీ రోడ్డులో లోతువాగు, పోతంశెట్టిపల్లి, కిష్టాపూర్ వంటి పది ప్రాంతాలలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున రంబుల్ స్ట్రిప్ట్ వేయుటకు ప్రతిపాదనలు రూపొందించి, ఆమోదంతో పనులు చేపట్టవలసిందిగా అధికారులకు సూచించారు. వెల్కమ్ బోర్డు దగ్గర 7 కోట్ల 70 లక్షల వ్యయంతో 120 మీటర్ల మేర రోడ్డు వెడల్పు పనులు చేపట్టవలసిందిగా ఆర్ అండ్ బీ అధికారులకు సూచించారు. జాతీయ రహదారి 44లో 70 కోట్ల వ్యయంతో చేపట్టే వడియారం, చెట్ల తిమ్మాయిపల్లి బైపాస్ జంక్షన్, సెంట్రల్ లైటింగ్ పనులను, 10 కోట్ల వ్యంతో చేపట్టిన రామాయంపేట సర్వీస్ రోడ్ పనులకు రీజినల్ కార్యాలయం నుండి అనుమతులు పొంది వెంటనే పనులు ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ఎన్‌హెచ్ 44లో గుర్తించి మిగిలిన 3 బ్లాక్ స్పాట్‌లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎన్‌హెచ్‌ఆర్‌ఈ విజయరాజు, ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్‌రెడ్డి, 76డీ ఎన్‌హెచ్‌ఆర్‌ఈ రమేష్, ఆర్ అండ్ బీ ఈఈ వెంకటేం, రామకృష్ణ, జిల్లా రవాణాధికారి శ్రీనివాస్‌గౌడ్, డీఎస్పీ సైదులు, ఆబ్కారీ పర్యవేక్షకులు రజాక్, ఆర్టీసీడీ డీఎం రవిచంద్రన్, తూప్రాన్ మున్సిపల్ కమీషనర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## శివ్వంపేటలో నామ మాత్రంగా సామాజిక తనిఖీ

### -ఉపాధి ఏపీవో అక్రమాలపై అధికారుల ఆరా?



కార్యదర్శులను నిలదీస్తున్న జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి

**శివ్వంపేట, మే1 ప్రభాతవార్త:**

శివ్వంపేట మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై ఆదివారం ఉదయం నుండి రాత్రి వరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక సమావేశంతో పాటు ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉపాధి హామీ, ఎన్ఆర్ఐజీఎస్, హరితహారం తదతర పనులపై తనిఖీ సమావేశం నిర్వహిస్తూనే రికార్డులను ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. 2019 నుండి 2023 వరకు జరిగిన పనులపై గ్రామ కార్యదర్శులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, ఫీల్ట్ అసిస్టెంట్ల పనితీరు, జరిగిన పనులపై లోతుగా ఆరా తీశారు. ఈ సామాజిక తనిఖీ కార్యక్రమంలో ఉదయం నుండి రాత్రి వరకు జరిగింది. మండలానికి వచ్చిన నిధులు, ఖర్చుల వివరాలను ఉపాధి హామీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీలో అవకతవకలు తనిఖీల్లో తెలితే చర్యలు తీవ్రంగా ఉంటాయని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. సామాజిక తనిఖీ చేస్తున్న అధికారులు స్థానిక ఎంపీడీవో నవీన్ కుమార్ అందుకు సంబంధించి సమాధానాలు ఇస్తూ సహకరిస్తూనే వారికి తోడ్పాటుగా అక్కడే ఉన్నారు. సామాజిక తనిఖీలో భాగంగా అధికారులతో అక్కడే ఉన్న ఎంపీపీ హరికృష్ణ ఏయే పథకాలలో శివ్వంపేట మండలం ముందంజలో ఉందని అధికారి దృష్టికి తీసుకెళ్లారు. పూర్తి సమాచారంతో పాటు సంబంధించిన శాఖ సిబ్బంది పనితీరు, రికార్డుల పరిశీలనపై సామాజిక తనిఖీపై నివేదికను త్వరలో ప్రభుత్వానికి అందజేయనున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా ఈ సామాజికి తనిఖీ ప్రజా వేదికకు ముఖ్య ప్రజాప్రతినిధి సహకారం తీసుకోవడం పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అదేవిధంగా కొన్నేళ్లుగా శివ్వంపేటలో పనిచేస్తున్న ఉపాధి హామీ ఏపీవో అనిల్ చేస్తున్న అక్రమాలను గోప్యంగా ఉంచడం సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి శివ్వంపేటలో జరిగిన సామాజిక తనిఖీ కార్యక్రమంపై మరోసారి విచారణ చేయాల్సిన అవసరం ఉందని మండల ప్రజలు అంటున్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మిరుదొడ్డి, మే 1, ప్రభాతవార్త :** భూంపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో నగరం స్టేజ్ వద్ద బస్సు, టివిఎస్ ఎక్సెల్ వాహనంను ఢీ కొట్టిన సంఘటనలో టివిఎస్ ఎక్సెల్‌పై ప్రయాణీస్తున్న వ్యక్తి కిందపడి అక్కడికక్కడే మృతి చెందారు. ఎస్ఐ గంగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నస్కల్ గ్రామానికి చెందిన దొంతరబోయిన రాజయ్య(47) అదివారం పెద్దమ్మ పండుగ నిమిత్తం చుట్టపు చూపుగా భూంపల్లికి వచ్చి సోమవారం ఉదయం తన స్వగ్రామానికి తిరిగి వెళ్తున్న క్రమంలో సిద్దిపేట రామాయంపేట రహదారిపై గల నగరం స్టేజీ వద్ద ఎదురుగా వస్తున్న ఎంఎస్ఎన్ కంపెనీ బస్సు ప్రమాదవశాత్తు టివిఎస్ ఎక్సెల్‌ను ఢీ కొట్టడంతో రాజయ్య కిందపడి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రపంచంలో అతి పెద్ద కులం కార్మికుల కులం

### మంత్రి తన్నీరు హరీష్‌రావు



బిఆర్ టీయూ-ట్రేడ్ యూనియన్ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రపంచంలో అతి పెద్ద కులం కార్మికుల కులం.. మనమంతా కార్మికులమే.. అలసిపోకుండా నిరంతరం వెలుగును ఇచ్చేవాడు సూర్యడు.. అలసిపోకుండా ప్రపంచానికి సేవ చేసే వారు కార్మికులని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీనివాసయ టాకీసులో సోమవారం ఏర్పాటు చేసిన బీఅర్ టీయూ-ట్రేడ్ యూనియన్ అధ్వర్యంలో నిర్వహించిన మే డే వేడుకల్లో అయన పాల్గొని జెండా అవిష్కరణ చేసి మాట్లాడారు. కార్మికులకు కులం, మతం లేదని కార్మికుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని బిజెపి పాలిత రాష్ట్రాలలో కార్మికుల శ్రమ దోపిడి జరుగుతుందన్నారు. కార్మికులను గుర్తించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. బిజెపి పాలిత 16 రాష్ట్రాలలో బీడీలు చేసే కార్మికులను పట్టించుకోవాలని కేంద్ర అర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తెచ్చినా మహిళా మంత్రిగా ఉండి పట్టించుకోలేదన్నారు. ప్రపంచానికి సూర్యుడు వెలుతురు ఇస్తే..కార్మికులు తమ చెమట చుక్కలతో పని చేసి అందరీ జీవితంలో వెలుగు నింపుతారని తెలిపారు. బీడీ, భవన నిర్మాణ కార్మికులు రాష్ట్ర ప్రభుత్వం రూ.6 లక్షల బీమాను అందిస్తుందన్నారు. సిద్దిపేటలో కార్పోరేట్ అసుపత్రులకు ధీటుగా సూపర్ స్పెషాలిటీ వెయ్యి పడకల అసుపత్రి రాబోతుందన్నారు. త్వరలోనే ఈఎస్ఐ, డిస్పెన్సరీ కార్మికుల కోసం తెస్తామన్నారు. కార్యక్రమంలో బిఅర్ఎస్, బిఅర్‌టీయూ నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, రాజనర్సు, సాయిరాం, పిండి అరవింద్, మంచె నర్సింలు, ఎల్లు రవీందర్‌రెడ్డి తదితరలు పాల్గొన్నారు.



ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

## ఫిర్యాదులకు ప్రధాన్యతనిచ్చి పరిష్కరించాలి : కలెక్టర్

**మెదక్ అర్బన్, మే1 ప్రభాతవార్త:**

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు అత్యంత ప్రధాన్యతనిచ్చి పరిష్కరించవలసిందిగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజవాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదీదారుల నుండి అదనపు కలెక్టర్లు ప్రతిమసింగ్, రమేష్‌లతో కలిసి 13 వినతులు స్వీకరించారు. ఇందులో దరణికి సంబంధించి 6 వినతులు రాగా, డబుల్ బెడ్ రూం ఇంటికి ఒకటి, ఆసరా పింఛన్లకు సంబంధించి 3, ఇతర శాఖలకు సంబంధించి 3 వినతులు వచ్చాయి. అనంతరం ఇటీల కురుస్తున్న వర్షాల వల్ల పంట నష్టపోయిన పంట వివరాలపై సమీక్షిస్తూ ఏ రైతు నష్టపోకుండా గ్రామ వారీగా, రైతు వారీగా ఖచ్చితమైన పంట నష్టం వివరాలు సేకరించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ప్రధానంగా 9 మండలాల్లోని 20,089 రైతులకు చెందిన 25,166 ఎకరాల్లో వరి, పండ్ల తోటలకు నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చామని అన్నారు. ఇందులో వరి పంటకు సంబంధించి 19,517 రైతులకు చెందిన 23,580 ఎకరాలు, పండ్ల తోటలకు సంబంధించి 572 మంది రైతులకు సంబంధించి 1,586 ఎకరాల్లో పంట నష్టం మండల వ్యవసాయాధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, ఉద్యాన అధికారులు, మండల ప్రత్యేకాధికారులు గ్రామ వారీగా, రైతు ఆరీగా పంట సర్వే నిర్వహించి వరి ధాన్యంతో పాటు ఉద్యాన పంటలు దెబ్బతిన్న వివరాలను పక్కాగా సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, నమోదు చేయుటకు ధరణి ఆపరేటర్ల సేవలు ఉపయోగించాలని సూచించారు. అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఇట్టి సమాచారాన్ని బుధవారంలోగా 14 కాలమ్స్ ప్రొఫార్మాలో సేకరించి సమర్పించాలని ఆదేశించారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాలు కూడా సేకరించాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద ఎకరాకు 10 వేల రూపాయలు అందించుటకు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. జరిగిందన్నారు. ఈ నష్టపరిహారం కాస్తు చేస్తున్న కౌలుదారులకు కూడా వర్తిస్తుంది. కాబట్టి నివేదిక పక్కాగా ఉండాలన్నారు. ఈ యాసంగిలో ఇటవల పంట నష్టపరిహాం పొందిన లబ్ధిదారునికి తిరిగి చెల్లించబడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇచ్చిన పంట సమగ్ర సరేన నివేదికలను బుధవారం సమావేశమై పరిశీలించి ప్రభుత్వానికి పంపుతామని, ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం నేరుగా రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తుందన్నారు. ఈ సమావేశంలో అధికారులు జయరాజ్, ఖాసీం, రజాక్, కృష్ణమూర్తి, రాధాకిషన్, జెంలా నాయక్, విజయలక్ష్మి, కరుణ, బ్రహ్మాజీ సాయిబాబా, నారాజ్, శ్రీనివాస్‌గౌడ్, వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్‌నారాయణ్, ఆర్డీవో సాయిరాం పాల్గొన్నారు.

# 5న మంత్రి కెటిఆర్ సమక్షంలో అభివృద్ధి పనులకు శ్రీకారం



జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్‌తో కలిసి ఎమ్మెల్యే వొడితెల సతీష్ అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్,మే1,ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణంలో ఈనెల 5న విచ్చేయనున్న రాష్ట్ర మున్సిపల్‌శాఖామాత్యులు, ఐటిరంగ శాఖామంత్రి కల్వకుంట్ల తారకరామారవు సమక్షంలో చేపట్టనున్న అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలను సోమవారం నాడు సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్‌తో పాటు హుస్నాబాద్ శాసనసభ్యులు వొడతెల సతీష్‌కుమార్‌లు కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రారంభోత్సవాల అనంతరం బస్‌డిపో గ్రౌండ్‌లో బహరంగసభను నిర్వహించనున్నట్లు సతీష్‌కుమార్ ప్రకటిస్తూ ఈ బహిరంగ సభను ప్రజలు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ నేపథ్యంలో హుస్నాబాద్ పట్టణంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్ళ ప్రారంభోత్సవంతో పాటు 10లక్షల రూపాయల వ్యయంతో నిర్మింయిన బస్తీదవాఖాన,2కోట్ల 25లక్షల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ డిగ్రీకళాశాల భవనం,2కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఉపాద్యాయశిక్షణ కేంద్రం,1కోటి 20లక్షలతో నిర్మించిన మున్సిపల్ దుకాణ సముదాయాలను కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన ఇండోర్‌స్టేడియంను కెటిఆర్ ప్రారంభం చేయనున్నారు. 3కోట్ల 50లక్షల వ్యయంతో చేపట్టిన హుస్నాబాద్ పట్టణంలోని శ్రీరేణుకా ఎల్లమ్మచెరువు సుందరీకరణ పనులు,2కోట్ల వ్యయంతో చేపట్టిన దోభీఘాట్‌లు,2కోట్ల50లక్షల వ్యయంతో చేపట్టిన పట్ణ రహదారుల నిర్మాణపనులు హుస్నాబాద్ సబ్‌స్టేషన్‌నుండి మహ్మదాపూర్ గ్రామం వరకు చేపట్టనున్న బిటిరోడ్డు నిర్మాణపనులు,మొత్తం 33కోట్ల 51లక్షత రూపాయల అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేయనున్నట్లు వివరించారు.అనంతరం పట్టణంలోని బస్‌డిపో మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో పాల్గొని ప్రసంగించన్నుట్లు సతీష్‌కుమార్ ప్రకటించారు.ఈ బహిరంగ సభకు భారీగా జనసమీకణ చేస్తున్నట్లు సతీష్‌కుమార్ వెల్లడించారు. కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న,వైస్‌చెర్మన్ అయిలేని అనితశ్రీనివాసరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక తీరును అడ్డుకుంటాం

### కాజిపేట, బొల్లారంలో ఈఎస్ఐ ఆసుపత్రులు : ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, మే 1, ప్రభాతవార్త:** ప్రైవేటీకరణ కార్పోరేటికరణ, ప్రభుత్వ సంస్థలను అమ్ముకోవడమే కేంద్రంలో భారతీయ జనతా పార్టీ లక్ష్యంగా పెట్టుకుందని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక తీరును బిఆర్ఎస్ అడ్డుకుంటుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి హెచ్చరించారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని లక్ష్మీగార్డెన్స్‌లో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియర్ రాష్ట్ర కార్యదర్శి నాలకంటి యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే వేడుకలకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కార్మిక శాఖ మాజీ మంత్రి పెద్దిరెడ్డి, శాసన మండలి మాజీ చైర్మన్ వి భూపాల్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని జిన్నారం, కాజీపల్లి, బొల్లారం, పాశమైలారం, రామచంద్రాపురం పారిశ్రామిక వాడల నుంచి కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మికులు నినాదాలు చేస్తూ ఉండగా మే డే జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ కార్మిక నాయకుడిగా సేవలందిచిన తనకు కార్మికుల కష్టాలు తెలుసునని, కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనులు చేపడుతున్నానన్నారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం త్వరలోనే 3వందల కోట్ల రూపాయలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు చేపట్టబోతున్నట్లు కార్మికుల హర్షద్వానాల మధ్య ఎమ్మెల్యే ప్రకటించారు. కాజిపల్లి, బొల్లారంలలో ఈఎస్ఐ ఆపుపత్రులను ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. కార్మికుల కొరకు డబుల్ బెడ్ రూం ఇండ్ల మంజూరుకు కృషి సల్పుతామన్నారు. తెలంగాణ ప్రభుత్వం కార్మికు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లా పరిషత్ వైవస్ చైర్మన్ ప్రభాకర్, బిఆర్టియు సంఘం జిల్లా అధ్యక్షులు శివశంకర్‌రావు, రాష్ట్ర నాయకులు వరప్రసాద్‌రెడ్డి, నాయకులు నర్రా బిక్షపతి, ఆదర్శ్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య యాదవ్, ఆత్మ కమిటి చైర్మన్ కుమార్ గౌడ్, పరమేష్ యాదవ్, పృథ్వీరాజ్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**కోహెడ, మే 1, ప్రభాతవార్త :**

వరి కొనుగోలు కేంద్రాలో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బీమ్‌రెడ్డి తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు శెట్టి సుధాకర్, బందేల బాలకిషన్, మండల వెంకట్‌రెడ్డి, దూలం శ్రీనివాస్‌గౌడ్, గూడ స్వామి, శ్రీశైలం, బండారి రవీందర్, కృష్ణమూర్తి, వెంకటయ్య, శ్రీధర్, సంపత్, సంజీవ్, సతీష్‌లు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని కూరెళ్ల గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిసిన వరి ధాన్యాన్ని పరి శీలించి రైతులను పరామర్శించి వారు మాట్లాడారు. సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం ఏర్పాటు చేసిన కేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేయకపోవడం మూలంగానే అకాల వర్షంతో ధాన్యం తడిసిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగానే రైతులు శ్రమించి పండించిన పంట నేల పాలవుతుందన్నారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం అదుకోవాలన్నారు. సిఎం కెసిఅర్ నష్టపోయిన పంటలను పరిశీలించారే తప్ప ఏ ఒక్క రైతుకు నేటికి నష్టపరిహారం చెల్లించలేదన్నారు.

## పద్మనాభంకు శ్రమశక్తి అవార్డు



మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న పద్మనాభం

**హుస్నాబాద్,మే1,ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని అక్కన్నపేట మండలం కట్కూర్ గ్రామాని చెందిన పద్మనాభం గత 21 సంవత్సరాలుగా సౌత్ సెంట్రల్ రైల్వే ప్రింటింగ్ ప్రెస్‌లో సేవలందిస్తూ, సౌత్ సెంట్రల్ రైల్వే ఇంజనీర్స్ అసోసియో షన్ అధ్యక్షునిగా సేవలందిస్తున్న నేపధ్యం లో ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం మే డే కార్మిక దినోత్సవం సందర్బంగా సోమవారం రోజున హైదారాబాద్‌లోని రవీంద్రభారతిలో క్రీడాపర్యటకశాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా పద్మనాభంకు ప్రమశక్తి అవార్డును అందజేశారు.ఈ సందర్బంగా పద్మనాభం మాట్లాడుతూ మంత్రుల చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం సంతోషంగా ఉందని, అవార్డు అందించిన ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ కమలాద్రి

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీచేసిన తహసీల్దార్

**కౌడిపల్లి, మే 1, ప్రభాతవార్త:** మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని తహసీల్దార్ కమలాద్రి రైతులకు సూచించారు. సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో వెంకట్రావ్‌పేటలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని తీసుకొచ్చిన రైతులకు అవగాహన కల్పించి, మ్యాచర్ శాతం, పోల్లు తదితర అంశాలను పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేయాలని తహసీల్దార్ కమాలాద్రి పేర్కొన్నారు. ధాన్యం కొలతలలో ఎలాంటి అవినీతికి పాల్పడినట్లు రుజువైతే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సంగమేశ్వర్, ఆర్ఐ శ్రీహరి, సిసి నగరాజ్, వీఆర్ఎ స్వామి దాసు, కొనుగోలు కేంద్రం నిర్వహకులు, రైతులు తదితరలు పాల్గొన్నారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-టీఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్రె ప్రభాకర్**



తహసీల్దార్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేస్తున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు

**కొల్చారం, మే 1 ప్రభాతవార్త:** అకాల వర్షాలతో చేతికి వచ్చిన పంటలు నేల పాలయ్యాయని, ఎకరానికి రూ. 20 వేలు ఇచ్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని టీఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్రె ప్రభాకర్ అన్నారు.సోమవారం కొల్చారంలోని తహశీల్దార్ చంద్రశేఖర్‌రావుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా పుర్రె ప్రభాకర్ మాట్లాడుతూ అకాల వర్షాలతో కొల్చారం మండలంలో వరి, మొక్కజొన్న, మామిడి, మిరపపంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. అకాల వర్షాలతో 70 శాతం మంది రైతులకు తీవ్ర నష్టం జరిగిందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వ్యవసాయ శాఖ సర్వే నిర్వహించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పెద్దమ్మ తల్లి ఆలయ భూమిపూజకు హాజరు కావాలని**

## మదన్‌రెడ్డి, సునీతారెడ్డిలకు ఆహ్వాన పత్రిక అందజేత



మదన్‌రెడ్డికి ఆహ్వానపత్రికను అందజేస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు

**కొల్చారం, మే 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అప్పాజిపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వరనయంలో ఈ నెల 3వ తేదీన బుధవారం గ్రామ శివారులో నిర్మించ తలపెట్టిన పెద్దమ్మతల్లి దేవాలయం భూమిపూజకు హాజరుకావాలని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డిలకు హైదరాబాద్‌లోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి అప్పాజిపల్లి గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి చలం ఝాన్సీ యాదగిరి, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చింతల కిషన్, ఉప సర్పంచి చింతల దేవయ్య, కన్నెబోయిన శేఖులు, కొంగోటి వీరేశం, బాగాయల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## జానకంపల్లిలో ఇంటింటికీ టిడిపి



కరపత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

**మెదక్ రూరల్, మే 1 ప్రభాతవార్త:** సోమవారం మెదక్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏకే.గంగాధర్‌రావు ఆధ్వర్యంలో మెదక్‌మండలంలోని జానకంపల్లి గ్రామంలో ఇంటింటికీ తెలుగు దేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఏకే. గంగాధర్‌రావు మాట్లాడుతూ అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అఫ్జల్, కరీం, లక్ష్మణ్ యాదవ్, భిక్షపతి, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## పుస్తెలు, మెట్టెలు అందజేత

**శివ్వంపేట, మే 1 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన చాకలి చంద్రయ్య, లక్ష్మీ దంపతుల కుమారుడు శంకర్ వివాహానికి మాజీ సర్పంచ్ పులిమామిడి ప్రవంతి నవీన్‌గుప్త రూ. 30 వేల విలువ చేసే పుస్తెలు, మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొడకంచి రవీందర్ గౌడ్, వారాల గణేష్, బిస్కుందు అంజయ్య, కమలయ్యగారి వెంకటేష్, ఇసుగారి అరుణ్, వజ్జ నాగేష్, దానబోయిన కృష్ణ, ఇసారపు శ్రీనివాస్ గౌడ్, వర్రె మల్లేష్, కాముని నాగేష్, సరిగారి హరికృష్ణ పాల్గొన్నారు.

## శ్రీభగళాముఖి అమ్మవారికి ముక్కు పుడక బహూకరణ

**శివ్వంపేట, మే 1 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీభగళాముఖి అమ్మవారికి గోమారం గ్రామానికి చెందిన నందనం శంకర్, భవాని దంపతులు రూ. 35 వేల విలువగల ముక్కు పుడకను సోమవారం అర్చకులకు అందజేశారు. మొక్కులు తీర్చుకోవాలనే ఉద్దేశంతోనే అమ్మవారికి ఈ చెల్లింపును అందజేసినట్లు శంకర్, భవానితో పాటు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అన్నారు. భగళాముఖి శక్తిపీఠం ఉపాసకులు వెంకటేశ్వరశర్మ మాట్లాడుతూ అమ్మవారి బంగారపు ముక్కు పుడక సమర్పించడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా నందనం శంకర్, భవాని కుటుంబ సభ్యులను ఆయన ఆశీర్వదించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పబ్బా మహేష్ గుప్త, సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి పద్మ వెంకటేష్, పత్రాల దేవేందర్ గౌడ్, ఇసుగారి చిన్న మల్లేష్, పైనం యాదగిరి, మాధవి పాల్గొన్నారు.



ముక్కు పుడక అందజేస్తున్న శంకర్, భవాని దంపతులు



కౌడిపల్లిలో సిఐటియూ జేండావిష్కరణ చేస్తున్న చిలుముల వెంకటేశ్వర్లురెడ్డి



మీర్జాపల్లిలో కార్మిక జెండాను ఆవిష్కరిస్తున్న కార్మిక సంఘం నాయకులు

# మే డే స్ఫూర్తితో కార్మిక జీవితాల్లో వెలుగులు నిండాలి

**కొల్చారం, మే 1 ప్రభాతవార్త:** మే డే స్ఫూర్తితో కార్మిక జీవితాల్లో వెలుగులు నిండాలని సీఐటీయూ, సీపీఎం నేతలు చింతల సత్తయ్య, చింతల కిష్టయ్యలు అన్నారు. సోమవారం మే డే పురస్కరించుకొని మండల కేంద్రమైన కొల్చారంలో మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారి ప్రక్కన బస్టాండ్ ఆవరణలో సీఐటీయూ, సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్తయ్య, కిష్టయ్య మాట్లాడుతూ మే డే స్ఫూర్తితో కార్మికుల జీవితాల్లో వెలుగులు నిండాలన్నారు. కార్యక్రమంలో కొంపల్లి సత్యనారాయణ, దొంకెన మల్లేశం, చంద్రయ్య, కృష్ణ, సిద్ధిరాములు, అంకం సత్యయ్య, మల్లేశం, దుర్గయ్య, వీరయ్య, చింతల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



కొల్చారంలో జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట మండలంలో...**

**చిన్నశంకరంపేట, మే 1, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో కార్మికులు సోమవారం మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు కార్మికజెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ హక్కుల కోసం పోరాడిన కార్మికుల విజయగీతిక, శ్రమ జీవుల సంఘటితి శక్తి ప్రతీక మే డే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, ఆటో డ్రైవర్లు, హమాలీ కార్మికులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**కౌడిపల్లిలో...**

**కౌడిపల్లి, మే 1 ప్రభాతవార్త:** అసంఘటిక కార్మికుల సమస్యలను పరిష్కరించడంతో పాటు భవన నిర్మాణ కార్మికులకు కమిటీ భవన నిర్మాణానికి నిధులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని సిఐటియూ జిల్లా కోశాధికారి నర్సమ్మ డిమాండ్ చేశారు. సోమవారం కౌడిపల్లిలో 137వ మే డేను పురస్కరించుకుని 765డి ప్రధానరహదారి పక్కన, పోలీస్‌స్టేషన్ ఎదురుగా హమాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిఐటియూ జెండావిష్కరణ చేసిన తర్వాత భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీ భవనానికి ఎంపిక చేసిన స్థలంలో మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు చిలుముల వెంకటేశ్వర్లురెడ్డి వేర్వేరుగా సిఐటియు జెండాను ఆవిష్కరించి మే డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు గోల్ల బాలక్రిష్ణ, జెడ్పి హెచ్ఎస్ స్కూల్ కమిటీ చైర్మెన్ జగన్, తైబజార్ కాంట్రాక్టర్లు బర్ల క్రిష్ణ, బర్ల సుధాకర్,ఆ సంఘం నాయకులు, హామాలి సంఘం అధ్యక్షులు కూరగాయల రాములు, ప్రధాన కార్యదర్శి రెడ్డి దుర్గయ్య, సభ్యులు నాసర్ ఖాన్, మల్లాద్రి, కళ్యాణ్, బర్ల పెంటయ్య, బెస్త రాములు లతోపాటు పలువురు హమాలి కూలీలు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, కౌడిపల్లి పంచాయతీ పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ సుభాష్‌గౌడ్

## క్రీడలు మానసికోల్లాసాకి దోహదం : ఎస్ఐ

**చిన్నశంకరంపేట, మే 1, ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని ఎస్ఐ సుభాష్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల పరిధి టీ.మాందాపూర్ గ్రామంలోని క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన వేసవి క్రీడా శిభిరాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని క్రీడలలో ప్రతిభ చాటాలన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందన్నారు. క్రీడలలో రాణిస్తే ఉన్నత విద్యలో రిజర్వేషన్లు పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బిక్షపతి గౌడ్, ఎంపీటీసీ ప్రసాద్ గౌడ్, వరుణ్ కుమార్ యువకులు పాల్గొన్నారు.

## అకాల వర్షం అన్నదాత ఆగమాగం



రామాయపల్లిలో కూలిన ఫౌల్ట్రి ఫాం

**చిన్నశంకరంపేట, మే 1, ప్రభాతవార్త:** అకాల వర్షం కారణంగా అన్నదాత ఆగమైపోతున్నాడు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు రైతన్నకు అపార నష్టాన్ని మిగిల్చాయి. మండల పరిధిలోని గ్రామాలలో ఈదురు గాలులతో కూడిన వర్షం పడటం అన్నదాతకు తీరని నష్టం వాటిల్లింది. దీంతో ఆరుగాలం కష్టపడ్డ రైతుకు కన్నిళ్లే మిగిలాయి. పంట చేతికి వచ్చేదాక కష్టపడ్డ రైతు కాపాడుకున్న పంట వర్షాలకు పాడైపోవడంతో రైతులు రోదిస్తున్నారు. రామాయపల్లిలో ఆదివారం రాత్రి వీచిన గాలీ,వర్షానికి వెంకటరెడ్డి రైతు కోళ్లఫాం కూలిపోయింది. గజగట్లపల్లిలో ధాన్యం రాలింది. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం మొత్తం తడిసిపోయింది. సోమవారం సాయంత్రం వడగళ్ల వర్షం పడింది. నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## తండ్రి మందలించాడని ఆత్మహత్య చేసుకున్న బాలిక

**నర్సాపూర్, మే 1 ప్రభాతవార్త:**

తండ్రి మందలించాడని ఓ బాలిక ఆత్మహత్య చేసుకున్న సంఘటన నర్సాపూర్ పట్టణంలోని సునీతారెడ్డి కాలనీలో సోమవారం ఉదయం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...సునీతారెడ్డి కాలనీకి చెందిన మహ్మద్ షాబోద్దీన్ కూతురు జుబేరియా అంజుమ్(15) సోమవారం ఉదయం 4.30 నిమిషాల ప్రాంతంలో నిద్రలేచి సెల్‌పోన్‌లో గేమ్స్ ఆడుతుంది. ఇది గమనించిన తండ్రి షాబోద్దీన్ కూతురు జుబేరియా అంజుమ్‌ను మందలించి సెల్‌ఫోన్‌ను లాక్కున్నాడు. దీంతో మనస్థాపానికి గురైన జుబేరియా అంజుమ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. జుబేరియా అంజుమ్ నర్సాపూర్‌లోని బాలికల పాఠశాలలో 9 వ తరగతి చదువుతుంది. ఈ మేరకు కేసు నమోదు చేసకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

## కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి టిఎం కాలేఖ్**

**నర్సాపూర్, మే 1, ప్రభాతవార్త:** కార్మికుల సంక్షేమానికి రెండు ప్రభుత్వాలు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి టిఎం కాలేఖ్ అన్నారు. సోమవారం మే డే దినోత్సవం సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి టిఎం కాలేఖ్ ఆధ్వర్యంలో అడ్డా కూలీ వద్ద ఎఐటియుసి జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమ కోసం ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో శివశంకర్, రమేష్, యాదమ్మ, శంకర్ తదితరులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక జెండాల ఆవిష్కరణలు

**నర్సాపూర్, మే 1, ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్‌లో మే డే దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు ఆధ్వర్యంలో మే డే సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కమ్యూనిటి హాల్‌వద్ద మే డే స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం, హామాలీ అడ్డా, ఆటోఅడ్డా, మార్కెట్‌యార్డు, విద్యుత్ సబ్‌స్టేషన్, ప్రభుత్వాసుపత్రి వద్ద, ఆయా రంగాల కార్మికులు సిఐటియు జెండాలను ఎగురవేశారు. అదే విధంగా వివిధ గ్రామాల్లో సిఐటియు జెండాలను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు అన్నపూర్ణ, సురేశ్, ఆంజనేయులు, శ్రీనివాస్, రాములు, మహేందర్, అశోక్, పుష్ప, సంగీత,రిజ్వాన్, అనిత, ఎల్లయ్య, మహేశ్, పత్యనారాయణ, భీమేశ్,కాళిదాసు, శ్రీశైలం, రాంచందర్, పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి రూ.15 వేల సహాయం

మర్కుక్, మే 1 (ప్రభాతవార్త): మర్కుక్ మండలకేంద్రానికి చెందిన లింగ సాయిలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మర్కుక్ కరుణాకర్‌రెడ్డి రూ.15వేల ఆర్థిక సహాయాన్ని అందించగా గ్రామ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు అజయ్‌రెడ్డిలు మృతుని కుటుంబానికి అందజేశారు. వారి వెంట నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్, పాపొల్ల రాజు, భాస్కర్, శేఖర్, జహంగీర్, రవి, స్వామి, మహేష్ తదితరులు ఉన్నారు.

## హనుమాన్ ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం

**నర్సాపూర్, నర్సాపూర్ రూరల్, మే 1, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చిన్నచింతకుంట గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న శ్రీహనుమాన్ ఆలయాన్ని పునర్నిర్మాణ పనులను సోమవారం ఆ గ్రామ సర్పంచ్ బుర్ర సురేశ్‌గౌడ్ ప్రారంబించారు.హనుమాన్ ఆలయ పునర్నిర్మాణ పనుల్లో బాగంగా పైకప్పు స్లాబ్ వేసే పనులను సర్పంచ్ సురేశ్‌గౌడ్ కొబ్బరి కాయలు కొట్టి ఆలయ పునర్నిర్మాణ పనులను ప్రారంబించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సురేశ్‌గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని హనుమాన్ ఆలయం శిథిలావస్థకు చేరుకోగా గ్రామస్తుల సహకారంతో ఈ ఆలయాన్ని నూతనంగా నిర్మించుటకుగాను ఆలయ పుర్నిర్మాణ పనులును చేపట్టామని తెలిపారు ఇందులో బాగంగా ఆలయ నిర్మాణం పైకప్పు స్లాబ్ పనులు ప్రారంబించినట్లు తెలిపారు. ఈ ఆలయాన్ని నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.ఈ హనుమాన్ ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్ర సురేశ్‌గౌడ్ తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



చిన్నచింతకుంటలో హనుమాన్ ఆలయ పునర్నిర్మాణ పనులను ప్రారంబించిన సర్పంచ్ బుర్ర సురేశ్‌గౌడ్ తదితరులు

# రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే

**నర్సాపూర్, మే 1, ప్రభాతవార్త:**

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. సోమవారం కాగజ్‌మద్దూర్, నత్నాయపల్లి, పెద్దచింతకుంట, చిన్నచింతకుంట, అచ్చంపేట, బ్రాహ్మణపల్లి తిర్మలాపూర్, తుజాల్‌పూర్, కాజిపేట, మంతూర్, మహ్మదాబాద్, జక్కపల్లి ఆద్మాపూర్, ఇబ్రాహీంబాద్ గ్రామాల్లో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేసి పిఏసిఎస్, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులు మధ్య దళారీలకు నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, జడ్పి టీసీ బాబ్యా నాయక్, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహిమొద్దీన్, ఎంపిపి ఉపాధ్యక్షులు వెంకటనర్సింగరావు, బిఆర్ఎస్ నేత శ్రీధర్‌గుప్త, మండల అధ్యక్షులు భోగ చంద్ర శేఖర్,నాయకులు హబీబ్‌ఖాన్, పంబళ్ల బిక్షపతి, కుమ్మరి నాగేశ్, కృపాచారి, ఆంజనేయులుగౌడ్, సర్పంచ్‌ల మండల అధ్యక్షులు జితేందర్‌రెడ్డి, గుండెశివకుమార్, బుర్ర సురేశ్‌గౌడ్, శ్రీరాములు, శ్యామల లక్ష్మణ్‌గౌడ్,హేమలత మదన్ మోహన్, సేనాధిపతి తదితరులు పాల్గొన్నారు.



దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

## ఎంఎల్ఎన్ రెడ్డిని సత్కరించిన టిపిసిసి ప్రతినిధి బాలకృష్ణ

**మెదక్ మున్సిపాలిటీ, మే 1 ప్రభాతవార్త:** మెదక్ పట్టణానికి రైల్వే లైన్ సాధించడంలో తీవ్రంగా కృషి చేసిన రైల్వే లైన్ సాధన సమితి నేత ఎంఎల్ఎన్ రెడ్డిని తెలంగాణ ప్రదేశ్ కమిటీ ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ఘనంగా సత్కరించారు. సోమవారం ఎంఎల్ఎన్ రెడ్డి తిరుమల తిరుపుతి యాత్రకు సైకిల్‌పై బయల్దేరారు. మెదక్ పట్టణానికి రైలు రాకలు కొనసాగుతున్నందున తన మొక్కు తీర్చేందుకు ఆయన బయల్దేరారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రముఖులు ఎంఎల్ఎన్ రెడ్డిని సత్కరించారు. మెదక్ పీసీసీ ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ మున్సిపల్ కార్యాలయం ముందు ఘనంగా సత్కరించి అభినందించారు.

## నష్టపోయిన పంటలను పరిశీలించిన ఎంపిపి



తడిసిపోయిన ధాన్యం మొదళ్లను పరిశీలిస్తున్న ఎంపిపి శ్రీనివాస్

**పెద్దశంకరంపేట, మే 1 ప్రభాతవార్త:** నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నష్టపోయిన పంటలను సోమవారం పెద్దశంకరంపేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. మండల పరిధిలోని రామోజిపల్లి శివారులో భారీ వర్షానికి వరి ధాన్యం మొదళ్లు తడిసిపోయాయని పలువురు రైతులకు ఎంపీపీకి, వ్యవసాయ అధికారులకు విన్నవించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పంట నష్టపోయిన వివరాలకు సేకరిస్తున్నామని, వీటిని ఉన్నతాధికారులకు నివేదిస్తామని వ్యవసాయ అధికారులు తెలిపారు. పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహాం అందిస్తుందని ఎంపీపీ రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాసడ రాజు, నాయకులు అశోక్, యాకూబ్, చందర్, రమేష్, రైతులు, గ్రామస్థులు ఉన్నారు.

## గోనె మైసమ్మ ఆలయానికి మహేష్‌గుప్త రూ. 50 వేల విరాళం

**శివ్వంపేట, మే 1 ప్రభాతవార్త:** వెల్దుర్తి మండల కేంద్రం శివారులో జరుగుతున్న గోనె మైసమ్మ జాతర ఉత్సవాల్లో శివ్వంపేట జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు నిర్వాహకులు మహేష్‌గుప్తకు ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆయన తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన గోనె మైసమ్మ దేవాలయానికి రూ. 50 వేల విరాళాన్ని నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి సర్పంచి ఆముద ఆంజనేయులు, శివ్వంపేట మండల పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు జి. శ్రీనివాస్‌గౌడ్, సర్పంచి పత్రాల శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచి ఆర్. పద్మ వెంకటేష్, నాయకులు బాబురావు, వీరేశం, ఆంజనేయులు, లక్ష్మీ నర్సయ్య, ముద్దగళ్ల రాజు, పంబాల సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహారెడ్డికి ఘన స్వాగతం



నర్సింహారెడ్డిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

**కొల్చారం, మే1 ప్రభాతవార్త:** సైకిల్‌పై తిరుపతికి ప్రయాణం కొనసాగిస్తున్న ఉద్యమకారుడు, రైల్వే సాధన సమితి అధ్యక్షులు, రైల్వే సాధనను పూర్తి చేసిన భగీరథుడు ఎం.నర్సింహారెడ్డి మెదక్ పట్టణానికి రైల్వే సాధన పూర్తయినందున తిరుపతి వెంకటేశ్వరస్వామికి మొక్కులు చెల్లించుకోవడానికి వెళ్తుండగా సోమవారం బీజేపీ నాయకులు పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ వద్ద మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఐటీ సెల్ కో కన్వీనర్ చౌరిగారి భాస్కర్, మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి రాజేందర్‌గౌడ్, మండల బీజేపీ ఉపాధ్యక్షులు మల్లేశం, బూత్ అధ్యక్షులు సంతోష్ కుమార్, బీజేపీ కార్యకర్త సార భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు రంగనాయక స్వామి కళ్యాణోత్సవం

**కొల్చారం, మే 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రంగంపేటలోని రంగనాయక స్వామి వారి కళ్యాణోత్సవ వేడుకలు మంగళవారం స్వచ్ఛందంగా భక్తుల సమక్షంలో జరగనున్నాయి. కళ్యాణోత్సవ వేడుకలను వీక్షించి స్వామివారి ఆశీర్వాదాలు పొంది తీర్థప్రసాదాలు తీసుకొని అన్నదానాన్ని స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## పంటలను పరిశిలించిన అధికారులు



అంబాజీపేటలో పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

**చిన్నశంకరంపేట, మే 1, ప్రభాతవార్త:** ఎంతో కష్టపడి పండించిన పంటలు ఆకాల వర్షాలతో నష్టపోయారు. సోమవారం వ్యవసాయాధికారులు నష్టపోయిన వరి పంటలను పరిశిలించారు. మండల పరిధిలోని మిర్జాపల్లి, టీ.మాందాపూర్, చెన్నాయిపల్లి,కామారం, అంబాజీపేట గ్రామా లలో వర్షానికి దెబ్బతిన్న పంట నష్టం వివరాలను ఉన్నతాధికారులకు నివేది స్తామని తెలిపారు. వీరి వెంట ఏఈవోలు శ్యామ్,మౌనికలు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలి : వైస్ ఎంపిపి సత్యంగౌడ్



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చిన్నశంకరంపేట, మే 1, ప్రభాతవార్త :** అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరుతులు లేకుండా కొనుగోలు చేయాలని వైస్ ఎంపీపీ సత్యంగౌడ్, ఎంపీటీసీ శివకుమార్, ప్రసాద్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వారు చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా కోతకు వచ్చిన ధాన్యం, కల్లాల్లోని ధాన్యం తడిసి ముద్ద అయిందన్నారు. అప్పులుచేసి పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లేక కష్టంగా పంట సాగుచేస్తున్న రైతులను ఆకాల వర్షాలు నిండా ముంచాయన్నారు. ప్రభుత్వ అధికారులు తూ..తూ మంత్రంగా వ్యవహరించడకుంఠ పంట నష్టం అంచనా వేసి రైతులను ఆదుకోవాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 20వేల చొప్పున అందించాలని డిమాండ్ చేశారు.

## అనాథ పిల్లలకు అండగా ఉంటా : రోహిత్‌రావు

**చిన్నశంకరంపేట, మే 1 ప్రభాతవార్త :** ప్రాణం ఉన్నంత వరకు నిరంతరంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని మైనంపల్లి స్వచ్ఛంద సంస్థ చైర్మన్ రోహిత్ రావు తెలిపారు. మంగళవారం మండల పరిది మిర్జాపల్లి,మిర్జాపల్లి తండాలో తల్లితండ్రులను కోల్పోయిన 26 మంది అనాథ పిల్లలకు 25వేల రుపాయల ఫిక్స్‌డ్‌డిపాజిట్ పత్రాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని, నియోజక వర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. మెదక్ నియోజకవర్గంలో తల్లితండ్రులను కోల్పోయి అనాథల మారిన పిల్లలకు 25వేల రుపాయల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తానని వెల్లడించారు ఈ కార్యక్రమంలో పట్టణ సర్పంచి రాజిరెడ్డి, నాయకులు యాదవరావు, మనోజ్,సంజీవ్, యాదగిరి, కృష్ణాగౌడ్,మేడి గణేష్, వెంకటి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి



చేర్యాలలో.. జెండా ఎగురవేస్తున్న సిపిఐ నాయకులు



హుస్నాబాద్‌లో జెండావిష్కరిస్తున్న దృశ్యం



బెజ్జంకిలో కార్మిక జెండా అవిష్కరిస్తున్న దృశ్యం



గజ్వేల్‌లో జెండా ఎగురవేస్తున్న ఆటో యూనియన్

## సిఎం కెసిఆర్ రైతు పక్షపాతి : ఎమ్మెల్యే

**కొమురవెల్లి, మే 1, ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ రైతు పక్షపాతి అని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. కొమురవెల్లి, గౌరాయపల్లిలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపిపి తలారి కీర్తనకిషన్, జడ్పీటిసి సిద్దప్ప, మల్లన్న ఆలయ చైర్మన్ గీస బిక్షపతితో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులు అందోళన చెందొద్దని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందిస్తామని సిఎం కెసిఆర్ ప్రకటించారని తెలిపారు. అంతకుముందు మేడే ఉత్సవాలలో పాల్గొని జెండాను అవిష్కరించారు. కొమురవెల్లి హమాలి సంఘం భవనాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్మికులు కృష్ణరెడ్డి, లతాకిష్టయ్య, రఘువీరారెడ్డి, సౌజన్యరెడ్డి, పచ్చిమడ్ల స్వామిగౌడ్, కృష్ణారెడ్డి, కనకచారి, మహేష్, సురేష్, నర్సింలు, ప్రకాశం, సులోచన, మల్లేశం, మల్లయ్య, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గం



నూతన కార్యవర్గం

**బెజ్జంకి, మే 1, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు దీటీ బాలనర్సు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల ఉపాధ్యక్షులుగా కల్లూరి రమేష్‌యాదవ్, మాంకాళ స్వామి, కార్యదర్శిగా రాగుల రాజు, ప్రచార కార్యదర్శిగా వెన్న అశోక్, కోశాధికారిగా పట్నం రమేష్, కార్యదర్శులుగా బోనగం రమేష్‌గౌడ్, మాం కాల రాజు, బెజ్జంకి పోచయ్య, కార్యవర్గ సభ్యులుగా మాతంగి చంద్రశేఖర్, బోనగిరి ఉదయ్ కిరణ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల శేఖర్‌బాబు, లింగాల శ్రీనివాస్, చింతకింది పర్శరాములు పాల్గొన్నారు.

## యాదవ సంఘం మండల కార్యవర్గం ఎన్నిక



నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులకు నియామకపత్రం అందజేస్తున్న దృశ్యం

**ములుగు, మే 1 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలో సోమవారం అఖిల భారత యాదవ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్‌యాదవ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యాదవ సంఘం మండల అధ్యక్షునిగా నూనె వెంకటేష్‌యాదవ్, ఉపాధ్యక్షునిగా మైరమైన బాబుయాదవ్, ప్రధాన కార్యదర్శిగా సింగం రాజుయాదవ్, యువజన సంఘం అధ్యక్షునిగా మల్లంపల్లి చంద్రం, కార్యదర్శిగా పెరుగు కుమార్‌యాదవ్‌లను ఏగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బూరం గణేష్‌యాదవ్, మల్లేష్‌యాదవ్, కన్నెబోయిన మహేష్‌యాదవ్, మల్లేష్ యాదవ్, కొట్టాల మల్లేష్‌యాదవ్, బద్రి సత్తయ్యయాదవ్, సుదర్శన్ యాదవ్, వెంకటేష్‌యాదవ్, అయిలయ్యయాదవ్, కుమార్‌యాదవ్, రమేష్‌యాదవ్, మల్లేష్‌యాదవ్, కృష్ణయాదవ్, కనకయ్యయాదవ్, ఐలయ్యయాదవ్, భాస్కర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్న పూర్వ విద్యార్థులు

**జగదేవ్‌పూర్, మే 1 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1989-91 విద్యా సంవత్సరానికి చెందిన ఇంటర్ పూర్వ విద్యార్థులు సోమవారం నేరెడ్‌మెట్‌లోని స్వాగత్ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఇంటర్ విద్యాసంవత్సరంలో కొనసాగిన జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఒకరికొకరు ఆత్మీయ పలకరింపులు చేసుకొని అనందంగా గడిపారు. అనంతరం విద్యాబుద్దులు చెప్పిన గురువుల జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ఈ సందర్భంగా పీర్లపల్లి ఎంపిటిసి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ఇంటర్‌లో చదివిన తోటి స్నేహితులను 30 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో ఎంతో ఆనందంగా ఉందని, ఆ రోజులే బాగుండేవి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పరమేశ్వర్, ఆంజనేయులు, చంద్రశేఖర్, సత్యం, వెంకటస్వామి, ప్రభావతి, పద్మ, కవిత, సువర్ణ, శ్రావణ్, నాగభూషణం పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కార్మిక కోడ్‌లను రద్దు చేయాలి

### -సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య

**గజ్వేల్, మే 1 (ప్రభాతవార్త):** కార్మికులను పరిశ్రమలకు బానిసలుగా మార్చే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. సోమవారం గజ్వేల్‌లో సిఐటియు ఆధ్వర్యంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచి సంక్షేమ పథకాలు యాజమాన్యాల దయా దాక్షిణ్యాలకు వదిలేసిందని, కార్మిక శాఖకు కనీస హక్కులు లేకుండా కార్పోరేట్ యాజమాన్యంకు అనుకూలంగా కోడ్‌లను తయారుచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి, వేణుగోపాల్, రంగారెడ్డి, నర్సింలు, విష్ణుమూర్తి, బాల్‌లక్ష్మి, నగేష్, ఎల్లయ్య, బాబురావు, కుమార్, పరశురాములు, అమృత, చారి, మల్లేశం, సురేష్, రాములు, వెంకటేష్, గణేష్, కిషన్, భరత్, సాదక్, కనకవ్వ, యాదగిరి పాల్గొన్నారు.





గజ్వేల్‌లో నినాదాలు చేస్తున్న సిఐటియు నాయకులు

# ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం

**చేర్యాల, మే 1, ప్రభాతవార్త :** చేర్యాల పట్టణంతో పాటు అన్నిగ్రామాల్లో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిపియం, సిపిఐ, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆయా పార్టీ కార్యాలయాల ముందు జెండాలను ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ఆనాడు ప్రాణాలర్పించిన చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక చట్టాల పరిరక్షణకు ఉద్యమాలు నిర్వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను కార్మిక వర్గం తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండకింది అరుణ్‌కుమార్, ఆముదాల నర్సిరెడ్డి, రంజిత్ రెడ్డి, శ్రీనివాస్, స్వర్గం శ్రీకాంత్, మేడిపల్లి చందు, రాళ్లబండి భాస్కర్, పోలోజు శ్రీహరి, అందె అశోక్, ఈరి భూమయ్య, బండారి సిద్దులు, చింతల బాబు, పొన్నబోయిన మహేందర్, రవి, వెలగల యాదగిరి, బింగి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

**మద్దూరులో...**

ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా మండలంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. బహుజన పార్టీ మద్దూరు మండల అధ్యక్షులు పాకాల ఇసాక్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాచకొండ సాయిలు, కొల్లూరి కృష్ణ,, వేల్పుల సామేలు నారదాసు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

**జగదేవ్‌పూర్ మండలంలో...**

**జగదేవ్‌పూర్, మే 1 (ప్రభాతవార్త):** మండల కేంద్రంతో పాటు చాట్లపల్లి, మునిగడప, మాందాపూర్, తీగుల్‌నర్సాపూర్ తదితర గ్రామాల్లో మేడే సందర్భంగా కార్మిక జెండాను ఎగురవేసి కార్మికుల ఐక్యత వర్థిల్లాలంటూ నినాదాలు చేశారు. చాట్లపల్లిలో హమాలీ, భవన నిర్మాణ కార్మికుల సంఘం, పంచాయతీ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో జెండాను ఎగురవేసి మేడే వేడుకలు నిర్వహించారు. జగదేవ్‌పూర్‌లో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు మరాటి కృష్ణమూర్తి సిఐటియు జెండాను ఆవిష్కరించి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు మాసూరి కావ్య దర్గయ్య, బిఎన్‌ఆర్‌కెఎస్ జిల్లా అధ్యక్షుడు నర్ర బిక్షపతి, హమాలీ కార్మిక సంఘం నాయకులు బి.కొండయ్య, నర్సింలు, యాదయ్య, ఉప్పలయ్య, అశోక్, కార్మిక నాయకులు చిలుముల నర్సింలు, ఇండ్ల యాదగిరి, లింగారి యాదగిరి, రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

**హుస్నాబాద్‌లో...**

**హుస్నాబాద్, మే 1, ప్రభాతవార్త :** చికాగో నగరంలో ఉవ్వెత్తున ఎగసిపడ్డ ఉద్యమ కెరటాల నేపథ్యంలో సాధించుకున్న ఉద్యమహక్కుల పుణ్యమాని జరుపుకుంటున్న మేడే ఉత్సవాలు హుస్నాబాద్‌లో ఘనంగా నిర్వహించారు బిఆర్ఎస్ పార్టీ కార్మిక ట్రేడ్ యూనియన్ నిర్వహించిన కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు కొడుముంజ రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ హాజరుకాగా సిపిఐ కార్యదర్శి గడిపె మల్లేష్ ఆధ్వర్యంలో మేడే జరుపుకున్నారు. కార్మికుల సంక్షేమానికి కెసిఆర్ ప్రభుత్వం కృషిచేస్తుందని సతీష్‌కుమార్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భం గా కార్మికులను సతీష్‌కుమార్ శాలువాలతో కార్మికులను ఘనంగా సన్మానించుకున్నారు. కార్మిక యూనియన్ల పక్షాన జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్‌చైర్మన్ అయిలేని అనిత శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

**బెజ్జంకి మండలంలో...**

**బెజ్జంకి, మే 1, ప్రభాతవార్త :** అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా, వ్యవసాయ మార్కెట్ యార్డు, భవన నిర్మాణ కార్మికుల కూడలి వద్ద కార్మిక జెండాలను ఎగురవేసి మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. అలాగే దాచారం, తోటపల్లి, రేగులపల్లి గ్రామాల్లో హమాలీ సంఘం అధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇయా కార్యక్రమాల్లో సీపీఐ నాయకులు సాయి కృష్ణ, లింగం, సంపత్, చంద్రయ్య, రాములు, రాజు, రాజలింగం, కొమురయ్య, మల్లేశం, తిరుపతి పాల్గొన్నారు.

**కోహేడలో...**

మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి ముంజ గోపి మాట్లాడుతూ 1886లో 18 గంటల పని విధానాన్ని వద్దని 8 గంటల పనికావాలని చికాగోలో పెట్టుబడిదారీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వేలాది మంది కార్మికులు ప్రాణాలను త్యాగంచేసి హక్కులను సాధించుకున్నార న్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బోనగిరి శంకర్, నానువాలా ప్రతాప్‌రెడ్డి, చిట్యాల శేఖర్, బండారి లక్ష్మన్, తాళ్ల పల్లి ఎల్లయ్య, అనందరావు, వేల్పుల మల్లయ్య, రడపు శీను, కనకయ్య, మహేష్, రజనీకాంత్, మధు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**ఆటో యూనియన్ ఆధ్వర్యంలో...**

**గజ్వేల్, మే 1 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ పట్టణంలో యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షుడు అంతని ఆసా, ఉపాధ్యక్షుడు రాజు చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ దయాకర్‌రెడ్డి, కరీం, సూరజ్, ఫరీద్, నీలకంఠం, శ్రీకాంత్, అభిలాష్, యూసుఫ్, కళ్యాణ్‌తో పాటు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## పెద్దబడి అభివృద్ధికి సహకరిస్తా

### -వజ్రోత్సవాలకు రాలేకపోయా.. క్షమించండి
### -కరీంనగర్ ఎంపి బండి సంజయ్

**హుస్నాబాద్, మే 1, ప్రభాతవార్త :** 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని వజ్రోత్సవ వేడుకలు జరుపుకుంటున్న హుస్నాబాద్ ప్రభుత్వ బాలుర పాఠశాలకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా బడి అభివృద్ధికి సహకరిస్తానని మాజీ ఎంపి బండి సంజయ్ ప్రకటన విడుదల చేశారు. సోమవారం రోజున హుస్నాబాద్ పెద్ద బడి వజ్రోత్స వేడుకల ముగింపు సభకు రావాలని వజ్రోత్సవాల కన్వీనర్ కొండ లక్ష్మన్ తెలిపారన్నారు. ఎట్టిపరిస్థితిలో రావాలనుకున్నా కానీ కర్ణాటకలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో తమ పార్టీ ఆదేశాల మేరకు అక్కడే ఉండాల్సి వచ్చిందని ఈ కార్యక్రమానికి హాజరుకానందుకు తనను క్షమించాలన్నారు. త్వరలోనే పాఠశాలకు వచ్చి పార్లమెంట్ సభ్యునిగా ఆ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.

## అధికారంలో లేకపోయినా పెద్దబడికి సహకరిస్తా

### -మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్

అధికారంలో లేకపోయినా, హామీలు ఇవ్వకపోయినా పెద్దబడికి సహకారిస్తానని కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. సోమవారం హుస్నాబాద్‌లోని ప్రభుత్వ బాలుర పాఠశాల 75వ వజ్రోత్సవ ముగింపు వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డితో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనం నిర్వహించడంతో గతంలో వారితో చదువుకున్న స్నేహితులను కలుసుకునే మంచి అవకాశం దొరికిందన్నారు. భవిష్యత్తులో బడికి అధికారంలోకి వచ్చినా రాకపోయినా తమవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

## వాలీబాల్ పోటీల్లో కీడాకారులు ప్రతిభకనబర్చాలి

**చేవెళ్ల, మే 1, ప్రభాతవార్త**

జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ప్రతిభ కనబరుచాలని చేవెళ్ల జడ్పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి సూచించారు. సోమవారం చేవెళ్ల మండలం దామరి గిద్ద గ్రామంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన వాలీబాల్ ఫైనల్ మ్యాచ్‌లో పాల్గొన్నారు. ఫైనల్‌కు ఎంపికైన క్రీడాకారులకు కరచాలనం చేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల జడ్పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ తరచూ క్రీడలు ఆడటం మూలంగా మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. యువత చదువులతో పాటు అటలకు కూడ ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ప్రతి రోజు క్రీడలు ఆడటం వల్ల ఆరోగ్యంగా ఉంటామన్నారు. క్రీడల్లో తరుచు పాల్గోనడం మూలంగా జీవితంలో మానసిక ఒత్తిడి తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో దామనిగిద్ద సర్పంచ్ వెంకటేశంగుప్తా, నాయకులు క్రిష్ణారెడ్డి, దప్పరాజు, పొట్ట దయాకర్, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

## సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి చిత్తశుద్ధి చాటుకున్న కెసిఆర్ : కౌన్సిలర్ చెన్నం అశోక్

**శంషాబాద్ మే1, ప్రభాతవార్త :**

దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్ర సచివాలయాన్ని సృష్టించి దానికి అంబేద్కర్ పేరు పెట్టి సిఎం కెసిఆర్ సరికొత్త చరిత్ర సృష్టించారని శంషాబాద్ చిన్న గొల్లపల్లి కౌన్సిలర్ చెన్నం అశోక్ పేర్కొన్నారు. అందరూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు చెప్పుకొని ఓట్లు దాడుకోవడానికి ప్రయత్నాలు చేస్తుంటారని కాని తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ మాత్రం దళితుల ఆత్మ గౌరవం పెరిగే విధంగా రాష్ట్ర అత్యున్నత సచివాలయానికి బాబా సాహెబ్ పేరు పెట్టడం ఆయనకు మాత్రమే సాధ్యమైందని కొనియాడారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి దళితుల ఆత్మగౌరవాన్ని ఆకాశపు అంచులకు చేర్చాలని అన్నారు. దళితులకు దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామాలలో వారి జీవన విధానంలో ఎంతో మార్పులు తీసుకువస్తున్నారని దళితులు వారి కాలపై వాళ్లు నిలబడి స్వయం ఉపాది అవకాశాలు కల్పించుకుంటున్నారని అన్నారు.

## పేదల కోసమే కంటి వెలుగు పథకం

### -సుష్మమహేందర్ రెడ్డి

**శంషాబాద్ మే 1, ప్రభాతవార్త :**

పేదల కంటి సమస్యలను పరిష్కరించడానికే ప్రభుత్వం కంటి వెలుగు పథకాన్ని ప్రవేశపెట్టిందని శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మమహేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్‌యాదవ్ పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో సోమవారం కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ.... బస్తీలలో అనేక మందికి కంటి సమస్యలు ఉన్నప్పటికి ఆసుపత్రికి వెళ్లే తీరిక వెసలు బాటు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని అలాంటి వారిని ప్రభుత్వం ఆదుకోవడం కోసమే కంటి వెలుగు పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. చిన్న చిన్న సమస్యలు మొదలుకొని శస్త్ర చికిత్స వరకు ఎలాంటి అవసరం ఉన్న ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి ఉచితంగా మందులను శాస్త్ర చికిత్సలను చేయిస్తుందని వివరించారు. కంటి వైద్య శిబిరా లను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు స్థానిక కౌన్సిల ర్ నజియా అమ్జద్ ,మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ అస్లాం ఖాద్రి, మాజీ ఎంపిటిసి రఫీయోద్దీన్ ఖాదిరి పాల్గొన్నారు.

## విద్యార్థులకు సమ్మర్ రీడింగ్ క్యాంపు ప్రారంభించిన డిఈఓ

**బొంరాస్‌పేట్, మే1, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా విద్యాధికారి రేణుకదేవి సమ్మర్ రీడింగ్ క్యాంపును ఎంపిపిఎస్ పాఠశాల నాగిరెడ్డిపల్లిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ విద్యార్థులు వేసవికాలం సెలవులలోవారు చదువుకున్న అక్షరాలు, సంఖ్యలు, గుణింతాలు మరచి పోకుండా ఉండేందుకు ఈ సమ్మర్ రీడింగ్ క్యాంపును జిల్లాలలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించడం జరిగిందని వారు తెలిపారు .గ్రామాల్లో విద్యావంతులైన స్త్రీ, పురుషులుఎవరైన ఉంటే వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యార్థులకు చదవడం, రాయ డంతోపాటు పాఠ్యంశాలను బోధించాలని అన్నారు. వేసవికాలం లో విద్యార్తులు సెలవులతో ఆటపాటలకు మాత్రమే పరిమితం కాకుండా ప్రతిరోజుచదువుకునేందుకు, చిత్రలేఖనం, పాటలు, గుణింతాలకు ప్రధాన్యతను ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎంఎం రవి, సర్పంచ్ హన్మంతు, ప్రధానోపాధ్యాయులు భూదేవి, ఉపాధ్యాయులు సత్యవతి, వలంటీర్లు కుమారి, అనూష, విద్యార్థులుపాల్గొన్నారు.

## పోడు భూముల సమస్యలు పరిష్కరించాలి

**కుల్కచర్ల మే1, ప్రభాతవార్త;**

పోడుభూముల సమస్యలను పరిష్కరించాలని పిఎస్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఘనపురం రాఘవేందర్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం అనంతసాగర్ గ్రామంలో యువజన సంఘాలు, పోడు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతసాగర్ గ్రామం చుట్టూ అడవి సంతరించుకున్న గ్రామం, గ్రామంలోని రైతులు వందలసంవత్సరాలుగా భూములను సాగుచేసు కుంటూ జీవనోపాది పొందుతున్నారు ప్రభుత్వ ధరణి సమస్య వల్ల వారి జీవనం ప్రశ్నార్థకంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఫారెస్ట్ హద్దుల్లో పొలాలు సాగు చేసుకుంటున్న రైతులకు భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం పట్టాలుఇచ్చి ఆదుకోవాలని తెలిపారు. గ్రామంలో మూడొంతులకు పైగా ప్రజలు వ్యవసాయ ఆధారిత కుటుంబాలని ఆ భూములనే నమ్ముకున్నారని వారికి అన్యాయం జరిగితే పిఎస్‌పిఎస్ తరుపున ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**పిఎస్‌పిఎస్ గ్రామ కమిటీ ఎన్నిక**

పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి (పిఎస్‌పిఎస్) వ్యవస్థాక అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ మండల అధ్యక్షుడు హరికృష్ణ ఆధ్వర్యంలో అనంతసాగర్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడుగా చల్లా రమేష్, ప్రదాన కార్యదర్శిగా ముసలి పవన్‌కుమార్, ఉపాధ్యక్షులుగా సిహెచ్ బి.శ్రీనివాసులు, కార్యదర్శులుగా ఇప్పపల్లి శ్రీనివాస్, శ్రీశైలం, కోవాదికారిగా రాంచంద్రయ్య, కార్యవర్గ సబ్యులుగా శివకుమార్, లాలు, వెంకటేష్, ఆంజనేయులు, కేశవులు, కృష్ణయ్య, అంజి, మల్లెష్, హరికృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



కాంట్రాక్టర్‌తో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

## సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

గజ్వేల్, మే 1 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 1, 16 వార్డుల్లో జరుగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని, పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ బొగ్గుల చందు, బాకి స్వామి, ఎల్లం రాములు, కరీం, 16వ వార్డు సభ్యులు వీరేందర్, తిరుపతి, భార్గవ్, ఏఈ శ్రీధర్‌రెడ్డి, కాంట్రాక్టర్లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు పంట నష్టపరిహారం అందించాలి

**జగదేవ్‌పూర్, మే 1 (ప్రభాతవార్త):** రెండుమూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం జరిగి రైతులు తీవ్రంగా దెబ్బతిన్నారని మట్టి మనిషి ఫౌండేషన్ చైర్మన్ కుడుదుల పరశురాం అన్నారు. సోమవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం కురిసిన వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను పరశురాం పరిశీలించి రైతుల బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడగండ్ల వర్షంతో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కౌలు రైతులకు కూడా పంట నష్టపరిహారం అందించి వారికి అండగా నిలవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎకరానికి రూ.10వేల కౌలు చెల్లించి పంటలు పండించే కౌలు రైతుల కష్టాలు చెప్పుకోలేనివని, అటు కౌలు కట్టలేక పంటలో పెట్టుబడి రాక అప్పులపాలు అవుతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటనష్టం కౌలు రైతులకు కూడా ఎకరానికి రూ. 20వేలు అందించాలని డిమాండ్ చేశారు.

## ఎస్సీ సంఘానికి డప్పులు అందజేసిన మల్లేష్‌గౌడ్

**వర్గల్, మే 1 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం గౌరారం గ్రామానికి చెందిన కంచర్ల మల్లేష్‌గౌడ్ సోమవారం తన తండ్రి సత్యనారాయణగౌడ్ జ్ఞాపకార్థం గ్రామ ఎస్సీ సంఘానికి సుమారు రూ. 20వేల విలువైన 16 డప్పులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగులుగౌడ్, బాల్‌నర్సయ్యగౌడ్, దుర్గయ్య గౌడ్, నర్సింలుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రాము, భాస్కర్, స్వామియాదవ్, రాజు, సతీష్, మహిపాల్‌యాదవ్, ప్రశాంత్‌గౌడ్, చైతన్యగౌడ్, విక్రమ్‌గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**దుబ్బాక(అక్బర్‌పేటభూంపల్లి), మే 1, ప్రభాతవాత్త:**

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన అక్బర్‌పేటభూంపల్లి మండల పరిధిలోని నగరం స్టేజ్ వద్ద సోమవారం జరిగింది. భూంపల్లి ఎస్సై గంగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మెదక్ జిల్లా నిజాంపేట మండలం నస్కల్ గ్రామనికి చెందిన దొంతరబోయిన రాజయ్య వయస్సు 47 కుటుంబ పోషణకై చికెన్ సెంటర్ల్ పని చేయడం జరుగుతుందన్నారు. భూంపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవానికి బంధువుల ఇంటికి వస్తున్న క్రమంలో రామాయంపేట్ సిద్దిపేట ప్రధాన రహదారిపై నగరం స్టేజ్ వద్ద ఎక్సెల్ టీవీఎస్ వాహనం ఒక్క ప్రైవేట్ కంపెనీకి చెందిన బస్సు ఢీ కొట్టడంతో రాజయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు కుమారుడు శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రోడ్డు ప్రమాదంలో మా తండ్రి రాజయ్య మృతి చెందాడని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రాజయ్యకు భార్య ఎల్లవ్వ కూతురు కావ్య ఉన్నారు. ఇట్టి మృతదేహాన్ని దుబ్బాక ప్రభుత్వం హాస్పిటల్ కు తరలించారు.

## పిడుగుపాటుకు మూడు ఆవులు మృతి

**చిన్నకోడూరు, మే 1, ప్రభాతవార్త :** మండల పరిధిలో ఆదివారం రాత్రి ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షంలో పిడుగుపాటుకు మూడు అవులు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గోనెపల్లిలో చోటు చేసుకుంది. గోనెపల్లి గ్రామానికి చెందిన రైతు కర్ర ఎల్లయ్య రెండు ఆవులు పిడుగుపాటుకు మృతి చెందడంతో రూ. 2 లక్షల అస్థినష్టం జరిగింది. విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధులు, నాయకులు తాళ్లపల్లి ఎల్లయ్య, బండి మల్లేశం, పాదాచారి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే మండల పరిధిలోని చంద్లాపూర్‌లో రైతు కనకయ్య పొలం వద్ద పిడుగుపాటుకు అవు మృతి చెందింది. దీంతో బాధిత రైతుకు రూ. లక్ష అస్థినష్టం జరిగింది. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



పిడుగుపాటుతో మృతి చెందిన ఆవు

# అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకేచోట

### ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

**చేర్యాల, మే 1, ప్రభాతవార్త :** చేర్యాల మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు బీడికాలనిలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సోమవారం పరిశీలించారు. అనంతరం ముత్తిరెడ్డి మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకేచోటఉండేలా ఇంటిగ్రేటెడ్ కార్యాలయం, జనగామ నుండి దుద్దెడ క్రాస్ రోడ్డు వరకు రూ.380 కోట్లతో నేషనల్ హైవే పనులు ప్రారంభించామన్నారు. అన్నిరకాల వసతులతో నూతనంగా ప్రభుత్వ ఆసుపత్రిని 10 కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. ఇన్ని నిధులిచ్చిన సిఎం కెసిఆర్‌కు, మంత్రి హరీష్‌రావు, కెటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

**ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన కౌన్సిలర్**

చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు బీడికాలనీలో సుమారు వేయి మంది జనాభ కలిగి ఉన్నారని ప్రతి నెల పెన్షన్, రేషన్ బియ్యానికి 2కిలో మీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తుందని అందుకు కాలనీలోనే పెన్షన్, రేషన్ బియ్యం ఇచ్చేందుకు ఏర్పాటు చేయాలని 5వార్డు కౌన్సిలర్



నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందిస్తున్న కౌన్సిలర్ నరేందర్

నరేందర్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డికి వినతిపత్రం అందించారు. అలాగే ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డు నుండి కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వరకు సుమారు 1.50 కిలో మీటర్ మేర బీటి రోడ్డు, మురికి కాల్వ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి ఉల్లంపల్లి కర్ణాకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి శ్రీధర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ నిమ్మరాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు మంగలో చంటి, సతీష్, ఆడెపు నరేందర్, కనకవ్వ, బిఆర్ఎస్ నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య, పూర్మ వెంకట్‌రెడ్డి, మూడు మండలాల యూత్ ఇంచార్జ్ అధ్యక్షుడు శివగారి అంజయ్య, భూరగోని తిరుపతి పాల్గొన్నారు.



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు శివకుమార్



నాగల్‌గిద్దలో జండాను ఆవిష్కరిస్తున్న కెవిపిఎస్ నాయకులు



చౌటకూరులో మే డేను జరుపుకుంటున్న కార్మికులు



పుల్కల్‌లో జండాను ఆవిష్కరిస్తున్న కార్మికులు



న్యాల్‌కల్‌లో మేడేను జరుపుకుంటున్న కార్మికులు

## చౌటకూరులో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**చౌటకూరు, మే 1, ప్రభాతవార్త:** చౌటకూరులో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో సోమవారం వరి కొనుగోలు కేంద్రాన్ని బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు జోకంపల్లి శివకుమార్ గ్రామ సర్పంచ్ వీరమణి మొగులయ్యతో కలిసి ప్రారంభించారు. రైతులు వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దళారులకు ధాన్యం అమ్ముకుని ఇబ్బందులు, నష్టాలకు లోనుకాకూడదని సూచించారు. ఏఈఓ వంశీ, దతుతన,సీఏ కిరణ్ కుమార్, రైతులు మల్లికార్జున్‌గౌడ్, మాణిక్‌రెడ్డి, కేంద్రం ఇంచార్జి కిరణ్‌కుమార్, బుక్ కీపర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి వీధి వ్యాపారుల రుణ మేళ : మున్సిపల్ కమిషనర్

**జహీరాబాద్, మే 1, ప్రభాతవార్త:** ఈ నెల 2వ తారీఖు నుంచి మే 31వ తేదీ వరకు వీధి వ్యాపారులకు రుణ మేళాలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ జి మల్లారెడ్డి పేర్కొన్నారు. 10, 20, 50 వేల రూపాయల రుణాల కొరకు ధరఖాస్తు చేసుకున్న వారికి రుణాలు మంజూరు కాకుంటే సంబంధిత బ్యాంక్ అధికారులను, మెప్మా అధికారులు, స్థానిక రిసోర్స్ పర్సన్స్‌లను సంప్రదించి మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రుణాలు పొందేందుకు ఇబ్బందులు కల్గితే మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. రుణాలు అందుకున్న వీధి వ్యాపారులు వారి లావాదేవీలను డిజిటల్ రూపంలో నిర్వహించుకోవాలని, ఫలితంగా నగదు ప్రోత్సహకాలు నెలకు 150 రుపాయలు వరకు పొందే అవకాశం ఉందని కమీషనర్ వివరించారు.

## 12వ వార్డులో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

**సదాశివపేట, మే 1, ప్రభాతవార్త:** పట్టణంలోని 12వ వార్డులో సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని వార్డు కౌన్సిలర్ పులిమామిడి రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఏ ఒక్కరు కండ్ల సమస్యలతో సతమతమవకుండా ఉండేందుకు నయా పైసా ఖర్చు కాకుండా చికిత్స అందుకునేందుకు కంటి వెలుగు శిభిరాలను ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. వైద్యులు, వార్డు సభ్యులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు మొలకెత్తుతున్న వరి ధాన్యం



అకాల వర్షానికి మొలకెత్తుతున్న వరి ధాన్యం

**పాపన్నపేట, మే 1, ప్రభాతవార్త:** గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి అన్నదాతల పరిస్థితి అదోగతి పాలవుతోంది. వడగండ్లు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడుతుండటంతో తడిసి పోయిన వరి ధాన్యం మొలకెత్తుతోంది. రైతులు వరి కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యం ఆరబోసిన చోటే మొలకెత్తుతుండటంతో రైతులు దిగాలు చెందుతున్నారు. మండలంలోని మల్లంపేట, మిన్‌పూర్, పాపన్నపేట, కుర్తివాడ, రామతీర్థం, ముద్దాపూర్, కొంపల్లి తదితర గ్రామాల్లోని రైతులు పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మొలకెత్తిన వరి ధాన్యాన్ని బే షరతుగా కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

### క్షతగాత్రుడికి రాజు ఆర్థిక సహాయం

**సదాశివపేట, మే 1, ప్రభాతవార్త:** పట్టణంలోని 6వ వార్డులో నివాసం ఉంటున్న వీడియో గ్రాఫర్ నవీన్ చికిత్స కోసం బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, కౌన్సిలర్ పులిమామిడి రాజు తన వంతు చేయుత అందచేశారు. నవీన్ ఆరోగ్య పరిస్థితి క్షిణించడంతో చికిత్స కోసం అవస్థలు పడుతున్నట్లు తెలుసుకున్న పులిమామిడి రాజు వైద్య ఖర్చుల కోసం 10వేల రూపాయలను అందచేశారు. కార్యక్రమంలో పియంఆర్ యువసేవవవన సభ్యులు పాల్గొన్నారు.

## 4వ రోజుకు చేరుకున్న కార్యదర్శుల సమ్మె



సమ్మెలో పాల్గొన్న జూనియర్ పంచాయితీ కార్యదర్శుల దృశ్యం

**పుల్కల్, మే 1, ప్రభాతవార్త:** జూనియర్ పంచాయితీ కార్యదర్శుల శాంతయుత నిరవధిక సమ్మె సోమవారంతో 4వ రోజుకు చేరుకుంది. కార్యదర్శుల సమ్మెకు ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించారు. కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని సూచించారు. గ్రామాల అభివృద్ధిలో పంచాయితీ కార్యదర్శులదే కీలక పాత్ర అని సర్పంచ్‌లు గుర్తు చేశారు. కార్యదర్శుల సమ్మెతో గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడుతోందని విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చౌటకూరు, వెండికోల్, ఉప్పరిగూడెం, లాల్‌సింగ్ నాయక్ తండా, మిన్పూర్ తండా, బస్వాపూర్, పెద్దారెడ్డిపేట, మంతుర్, ముదిమాణిక్యం గ్రామాల సర్పంచ్‌లు సమ్మె దీక్షా శిబిరానికి చేరకుని తమ మద్దతు ప్రకటించారు.

## తప్పిపోయిన ఇంటర్ విద్యార్థి

**జహీరాబాద్, మే 1, ప్రభాతవార్త:** హైద్రాబాద్ శివారులోని అల్వాల్ విజ్ఞాన్ భారతి కళాశాలలో ఇంటర్‌మీడియట్‌లో విద్యను అందుకుంటున్న మండలంలోని విఠునాయక్ తండాకు చెందిన యువకుడు కేతవత్ కరన్‌కుమార్ అదృశ్యమైన సంఘటన ఏప్రిల్ 29న చోటు చేసుకుంది. చిరాగ్‌పల్లి ఎస్‌ఐ కాశీనాథ్ కథనం ప్రకారం..విఠునాయక్‌తండాకు చెందిన కేతవత్ కిరన్‌కుమార్(19) బంధువుల పెళ్లి కోసం కళాశాల నుంచి స్వగ్రామానికి చేరకున్నాడన్నారు. ఏప్రిల్ 29న రాత్రి 10 గంటల ప్రాంతంలో జహీరాబాద్‌లో పని ఉందని వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన కరన్‌కుమార్ తిరిగి తండాకు చేరుకోలేదన్నారు. తప్పిపోయిన యువకుడు 5 ఫీట్ల 6 ఈంచుల ఎత్తు, తెలుపు రంగుతో ఉంటాడని, ఇంట్లో నుంచి వెళ్లిన సమయంలో నల్లని ప్యాంట్, ఎర్రని రంగు షర్ట్ ధరించి ఉన్నాడన్నారు. అదృశ్యమైన కరున్‌కుమార్ తండ్రి నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, విద్యార్థి ఆచూకి తెలిసిన వారు ఎస్‌ఐ 8712656766కు సమాచారం అందించాలని ఎస్‌ఐ వివరించారు.

### రేవణ సిద్దేశ్వర ఆలయంలో హోమాలు

**ఝరాసంగం, మే 1, ప్రభాతవార్త:** ఈదుపల్లిలో శ్రీ రేవణ సిద్దేశ్వర దేవాలయంలో పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో కొనసాగుతున్నా యి. పూజా కార్యక్రమాల్లో భాగంగా రెండవ రోజైన సోమవారం ఆల యంలో ఉదయం స్వామి వారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకు మార్చన, మంగళహారతులు తదితర పూజా కార్యమ్రాలు నిర్వహిం చారు. బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచయ్యస్వామి, కాంగ్రెస్ ఎంపిటిసి సభ్యులు శంకర్‌పాటిల్, భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం తగదు

## ఘనంగా మేడే వేడుకలు

### న్యాల్‌కల్‌లో..

**న్యాల్‌కల్, మే 1, ప్రభాతవార్త:** న్యాల్‌కల్‌తో పాటు ఆయా గ్రామాల్లో సోమవారం మేడే సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా న్యాల్‌కల్‌లో సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన మేడే కార్యక్రమాల్లో జండాను ఆవిష్కరించి ఒకరికి ఒకరు మేడే శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సిఐటియు మండల కార్యదర్శి సంగన్న, ఉపాధ్యక్షులు ఆనంద్, ఇద్వు సంఘం అధ్యక్షులు శోభమ్మ, ఐకెపి విఓఏ ప్రధాన కార్యదర్శినాగేందర్, కోశాధికారి శరణప్ప, విఓఏలు పాల్గొన్నారు.

### పుల్కల్‌లో..

**పుల్కల్, మే 1, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని పురష్కరించుకుని మేడే కార్యక్రమాలను కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన పుల్కల్‌లో జరిగిన కార్యక్రమాన్ని పురష్కరించుకుని కార్మికులు జండాను ఆవిష్కరించారు. అనంతరం కార్మికులు మేడే శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ చికాగోలో ఆసు లువు బాసిన కార్మికులను స్మరిస్తూ మే 1న కార్మిక దినోత్సవంగా జరుపుకుంటూ వస్తున్నామన్నారు.

### చౌటకూరులో..



ఢిల్లీ వసంత్ కార్యాలయంలో మేడే వేడుకలు



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికుల దృశ్యం

**చౌటకూరు, మే 1, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం మేడే కార్యక్రమాలను ఘనంగా జరుపుకున్నారు. చౌటకూరులో సిఐటియు మండల కమిటి ఆధ్వర్యంలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా నాయకులు హాజరై మాట్లాడారు. ప్రత్యామ్నాయ విధానాలకై పోరాడుదాం అని, ఐక్య ఉద్యమాలు నిర్మిద్దామని, 8 గంటల పని విధానాన్ని కార్మిక హక్కులను రక్షించుకుందామన్నారు. 8 గంటల పనిని రద్దు చేసి 12 గంటల పని విధానం అమలు చేయడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక కోడ్‌లను రద్దు చేసి నాలుగు కోడ్‌లను అమలు చేయడం దారుణమని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేయడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు సునీత, యాదమ్మ, అర్జున్, కృష్ణ, మల్లేవం, సుధాకర్, మైపాల్, శ్రీను పాల్గొన్నారు.

### నాగల్‌గిద్దతో..

**నాగల్‌గిద్ద, మే 1, ప్రభాతవార్త:** నాగల్‌గిద్దలో సోమవారం మేడే ఉత్సవాలను కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి కెవిపిఎస్ జల్లా కమిటి సభ్యులు గణపతి హాజరై మే డేను పురష్కరించుకుని ఎర్ర జండాను ఆవిష్కంచి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. మే డే ను పురుస్కరించుకుని కార్మికులకు పండ్లు పంపిణి చేశారు.

### ఢిల్లీ వసంత్ కార్యాలయంలో ..

**జహీరాబాద్, మే 1, ప్రభాతవార్త:** పట్టణంలోని ఢిల్లీ వసంత్ కార్యాలయంలో మే డేను పురుష్కరించుకుని సోమవారం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఢిల్లీ వసంత్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కార్మికులకు 8 గంటల పని విధానాన్ని అమలులోకి తెచ్చేందుకు కృషి చేశారని కొనియాడారు. స్త్రీలకు సమాన హక్కుల కోసం, కార్మికుల పని గంటల తగ్గింపు, ఉద్యోగుల సెలవు ప్రయోజనాలు, రిలీవింగ్ పే స్కేల్, డీఎన్‌ఏ అలవెన్స్, కరువు భత్యం, డీఏ ఆడ మగ ఉద్యోగుల జీవితాల్లో వ్యత్యాసం వద్దు, ఉమెన్ వెల్ఫేర్ ఫండ్, కార్మిక సంక్షేమ నిధి, ఎల్ఐసి ఏర్పాటు తదితర వాటికి అంబేద్కర్ చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. బృంధం సభ్యులు రైతు సంఘం నాయకులు బిల్లిపురం మాధవరెడ్డి, ప్రొఫెసర్ జనార్ధన్, భూమన్ స్టీవెన్, ఓంకార్, సుశాంత్, అరవింద్, అంజి తదితరులు పాల్గొన్నారు.

### జహీరాబాద్ పట్టణంలో ..

**జహీరాబాద్, మే 1, ప్రభాతవార్త:** మే డే వేడుకలను సోమవారం పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని సిఐటియు కార్యాలయం నుంచి జాతీయ రహదారి గుండా ఆయా కర్మాగారాల కర్మికులు నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని సుభాష్‌గంజ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐటియు నాయకులు మే డే జండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలోల సిఐటియు జిల్లా కార్యదర్శి మహిపాల్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి రామచందర్, మహీంద్రా అండ్ మహీంద్రా కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, వంశీకృష్ణ, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### జహీరాబాద్‌లో..

**జహీరాబాద్, మే 1, ప్రభాతవార్త:** జిల్లాలోని ఆయా కర్మాగారాల ముందు సోమవారం నిర్వహించిన మే డే కార్యక్రమాల్లో ఎంఆర్‌ఎఫ్ కార్మిక సంఘం అధ్యక్షులు యంజి రాములు పాల్గొన్నారు. మహీంద్రా ఏడి, మహీంద్రా ఎఫ్‌డి, ముంగి లిమిటెడ్, అల్ఫా లిమిటెడ్, రమేష్ గోదాం, ఎంఆర్‌ఎఫ్ లిమిటెడ్ కర్మాగారాల ముందు మే డేను పురష్కరించుకుని జండాలను ఆవిష్కరించి కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధనకై కార్మికులకు రౌండ్ ద క్లాక్‌గా అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో ఆయా కంపెనీల కార్మికులు పాల్గొన్నారు.



జండాను ఆవిష్కరిస్తున్న ఎంఆర్‌ఎఫ్ కార్మిక సంఘం అధ్యక్షులు రాములు దృశ్యం



కాలనీలో ప్రజలను సమస్యలను అడిగితెలుసుకుంటున్న కార్పోరేటర్ పుష్ప నగేష్

## కాలనీలో పర్యటించిన కార్పోరేటర్

**-అధికారులతో కలిసి ప్రజలతో ముఖాముఖి**

**రామచంద్రాపురం, మే 1, ప్రభాతవార్త:** డివిజన్ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు రామచంద్రాపురం కార్పోరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ పేర్కొన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని ఓల్డ్ రామచంద్రాపురం, ఎసీస బస్తీల్లో జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పబ్లిక్ కాంటాక్ట్‌లో భాగంగా ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. ఎస్సీ బస్తీలోని అపోలో ఫార్మసీ గల్లిలో సిసి రోడ్డును నిర్మించాలని ప్రజలు వినతి చేయగా స్పందించిన కార్పోరేటర్ త్వరలోనే కాలనీలో రోడ్డు వేయిస్తామన్నారు. బస్తీకి ఆనుకుని ఉన్న ఓపెన్ డ్రైన్ పొంగిపొర్లుతోందని కాలనీ వాసులు కార్పోరేటర్ దృష్టికి తేగా డసిల్లింగ్ చేయించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. వీధి లైట్లు, నూతన విద్యుత్ స్థంభాలు, ఫాగింగ్, శానిటరీ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కార్పోరేటర్ ఆదేశించారు. కార్యక్రమంలో నాయకులు కంది శ్రీనివాస్, ప్రసాద్, బ్యాండ్ శ్రీను, దుర్గ, చిగురు శ్రీను, సుంకుస్వామి, రాజు, సీఎం రమేష్, కుమ్మరి సత్యనారాయణ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## న్యాల్‌కల్ చేరుకున్న ప్రజా పోరు జీపు యాత్ర



న్యాల్‌కల్ చేరుకున్న ప్రజా పోరు జీపు యాత్ర దృశ్యం

**న్యాల్‌కల్, మే 1, ప్రభాతవార్త:** సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పోరు జీపు యాత్ర సోమవారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌కు చేరుకుంది. నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్‌లో ఆదివారం ప్రారంభమైన జీపు యాత్ర జహీరాబాద్ మండలంలోని దిడ్గి, కొత్తూర్(బి) గ్రామాల గుండా న్యాల్‌కల్ మండలంలోని మిర్జాపూర్(బి), రేజింతల్, హద్నూర్, రుక్మాపూర్ గ్రామాల మీదుగా న్యాల్‌కల్ చేరుకుని అక్కడి నుంచి ఇబ్రహింపూర్, మామిడ్గి, చినిగేపల్లి గ్రామాలలో యాత్రను నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేశారు. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రజల నడ్డి విరిచేలా జీఎస్‌టి విధించడం, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట పరం చేయడం, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను ఆకాశానికి అంటేలా పెంచడం లాంటి ప్రజా వ్యరికేక కార్యక్రమాలు పాల్పడుతోందని విచారం వ్యక్తం చేశారు. మే 3వ తారీఖున జహీరాబాద్ పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ ముందు నిర్వహించే బహిరంగ సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కునంనేని సాంబశివరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి ప్రకాశ్‌రావు, జిల్లా కార్యదర్శి జలాలోద్దిన్‌లు హాజరవుతున్నట్లు సిపిఐ డివిజన్ కార్యదర్శి కె నర్సింలు ప్రకటించారు.

### ఆలయ పూజారికి ఘనంగా వీడ్కోలు

**ఝరాసంగం, మే 1, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయ అర్చకులు శివలింగయ్య స్వామి పదవీ విరమణ పొందిన సందర్భంగా సోమవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పదవీవిరమణ పొందిన శివలింగయ్య స్వామి దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు గ్రామ సర్పంచ్ బొగ్గుల జగదీశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హన్మంత్‌రావు పాటిల్, కేతకి ఆలయ కమిటి బాధ్యులు జి నాగన్న, ఎంపీ నాగన్న, లక్ష్మయ్య, అలయ సిబ్బంది, ఆలయ అర్చకులు బసయ్యస్వామి, దిలీప్‌కుమార్ జ్యోషి, హరికిషన్ జ్యోషి, శివప్రసాద్, సిద్దప్ప, వీరేశం, చంద్రశేఖర్, శివశంకర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల సహకరించరూ.. వరుణుడు కనికరించడు..

**హత్నూర మే 1,ప్రభాతవార్త:**

ఆరుగాలం కష్టపడి పండించిన వరిపంట అమ్ముకుందామంటే అధికారులు సహకరించడంలేదని మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. తాము పండించిన వరి దాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి వారం రోజులు గడుస్తున్న కొనుగోలు చేసివారు కరువయ్యారని వారు ఆరోపిస్తున్నారు. ఒకవైపు ఆధికారుల నిర్లక్ష్యం, మరో వైపు వర్షాలు కురుస్తుండటంతో తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేస్తూన్నారు. వరి ధాన్యంను విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి వారం గడిచిందని, కొనుగోలు కేంద్రాలను ప్రజాప్రతినిధులు ప్రారంభించారని కాని, కొనుగోల్లు మాత్రం ప్రారంభించడంలేదని పలు గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు.కొనుగోలులో జాప్యం, వర్షాలతో పండించిన వరి పంట వర్షాల పాలవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తూన్నారు.

మండలంలోని వివిధ గ్రామాలలోని రైతులు పంటించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ఐకెపి ఆధ్వర్యంలో 12 కేంద్రాలు ఏర్పాటు చేశారు. హత్నూర సోసైటి ఆధ్వర్యంలో 19 కేంద్రాలు ఏర్పాటు చేవారు. డిసిఎంఎస్ ఆధ్వర్యంలో రెండు కేంద్రాలు ఏర్పాటు చేవారు. ఐకెపి ఆధ్వర్యంలో ఆరు కేంద్రాలలో కొనుగోళ్ళు ప్రారంభం కాగా, హత్నూర సోసైటి ఆధ్వర్యంలో 1కేంద్రంలో కొనుగోళ్ళు ప్రారంభం అయ్యాయి. మిగితా కేంద్రాలలో రైతులు కొనుగోలు కోరకు ఎదురు చూస్తూన్నారు. ఇప్పటికైన అధికారులు వరి కొనుగోలును వెంటనే ప్రారంభించాలని కోరుతూన్నరు. భీహార్ నుండి లేబర్‌లు రావడంలో అలస్యం వల్లనే కొనుగోలులో అలస్యం అయిందని అధికారులు పెర్కోంటున్నారు.

## పక్షం రాజులు దాటినా పట్టించుకోరా?

**-విఓఏల సమ్మెకు మద్దతు తెలిపిన సిఐటియు**

**న్యాల్‌కల్, మే 1, ప్రభాతవార్త:** విఓఏలు పక్షం రోజులుగా నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నా ప్రభుత్వానికి పట్టదా అని సిఐటియు, విఓఏల సంఘం నాయకులు విచారం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని ఇందిరా క్రాంతి పథకం కార్యాలయ ఆవరణలో విఓఏలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె సోమవారంతో 15 రోజులకు చేరుకుంది. సమ్మె కేంద్రానికి సిఐటియు నాయకులు చేరుకుని తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి సంగన్న మాట్లాడుతూ విఓఏల న్యాయమైన 9 సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి విఓఏలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారానికి నోచుకోకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు మండల ఉపాధ్యక్షులు ఆనంద్, ఐద్వా అధ్యక్షులు శోభమ్మ, కోశాధికారి శరణప్ప, విఓఏలు నాగేందర్, కోశాధికారి శరణప్ప తదితరులు పాల్గొన్నారు.

### కార్యదర్శుల సమ్మెకు బిజెపి మద్దతు

**న్యాల్‌కల్, మే 1, ప్రభాతవార్త:** గత నాలుగు రోజులుగా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నిర్వహిస్తున్న నిరవధిక శాంతియుత సమ్మెకు సోమవారం భారతీయ జనతా పార్టీ నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు ఏక్‌నాథ్ పాటిల్ మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శులు సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి పట్టింపులేకపోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న పంచాయితీ కార్యదర్శులు న్యాయమైన డిమాండ్లను, ముఖ్యమంత్రి హామి చేసిన హామీలను అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందని విచారం వ్యక్తం చేశారు. బిజెపి మండల అధ్యక్షులు ఏక్‌నాథ్‌పాటిల్, మాజీ అధ్యక్షులు ఈదులపల్లి ఈరణ్ణ, నాయకులు నాగేష్ పాటిల్, మల్లేశ్, ఓంకార్, రాము, అంజి, రామకృష్ణ, సంజు యాదవ్, వినయ్‌కుమార్, మహేష్ పాల్గొన్నారు.

## కళ్లకు గంతలు కట్టి నిరసన

**హత్నూర మే 1,ప్రభాతవార్త:**

హత్నూర మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యాదర్శులు చేపట్టిన శాంతియుత నిరవదిక సమ్మె సోమవారం నాలుగవ రోజుకు చేరింది. మండల పరిషత్ కార్యలయం ఆవరణలో చేపట్టిన దీక్షలో జూనియర్ పంచాయతీ కార్యాదర్శులు పాల్గోని తమ కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు ఈసందర్భంగా కోరారు. తమను రెగ్యులరైజ్ చేయడానికి సిఎం ఇచ్చిన హామీని ఆమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.కార్యాక్రమంలో సంఘం అధ్యక్షులు హరికిషన్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు స్వేతా 25మంది జూనియర్ పంచాయతీ కార్యాదర్శులు పాల్గోన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

**చిన్నశంకరంపేట,మే1, ప్రభాతవార్త:** ద్విచక్రవాహనం కారు ఢీ కోన్న సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల పరిధి టీ మాందాపూర్ వద్ద మెదక్-చేగుంట ప్రధాన రహదారిపై ఆదివారం అర్థ రాత్రి చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ సుభాష్‌గౌడ్ కథనం ప్రకారం... చేగుంట మండలానికి చెందిన ఆంజనేయులు(32)కిషోర్(34) పనులు ముగించుకొని ద్విచక్ర వాహనంపై గ్రామానికి వెళ్తున్నాడు. చేగుంట నుండి మెదక్ వైపునకు వెళ్తున్న కారు కిషోర్ ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీ కొట్టింది. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసుల క్షతగాత్రులను మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యుల సూచనతో బాగ్య నగరంలోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆంజనేయులు బార్య మీనా కుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### మంత్రి హరీష్‌రావును కలిసి భూపాల్‌రెడ్డి

**రామంద్రాపురం, మే 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామాత్యులు తన్నీరు హరీష్‌రావును తెలంగాణ శాసన మండలి మాజీ ప్రోటెం చైర్మన్ వెన్నవరం భూపాల్‌రెడ్డి సోమవారం కలుసుకున్నారు. సోమవారం వన్నెవరం భూపాల్‌రెడ్డి జన్మదినం కావడంతో హైద్రాబాద్‌లోని మంత్రి నివాసానికి భూపాల్‌రెడ్డి చేరుకోగా మంత్రి హరీష్ రావు భూపాల్‌రెడ్డికి పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో కొనసాగుతున్న అబివృద్ధిపై మంత్రి ఆరా తీసినట్లు తెలుస్తోంది.

### నేటి నుంచి రుణమేళ

**సదాశివపేట, మే 1, ప్రభాతవార్త:** ఈ నెల 2వ తరీఖు నుంచి ఈ నెల 31వ తేదీ వరకు పిఎంఎస్ వనిధి వీధి వక్రయదారుల అభివృద్ధికై మూ బి డిజిటలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మై బి డిజిటల్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోఇన అయా బ్యాంకులు వీధి వక్రయదారులకు రుణ మేళాలు నిర్వహిస్తారన్నారు. 10, 20, 50 వేల రూపాయల రుణాల కోసం ధరఖాస్తులు చేసుకున్న వారు రుణాలను అందుకోకుంటే ధరఖాస్తు చేసుకున్న బ్యాంక్ అధికారులు, మెపాన్మ అధికారులు, స్థానిక రిసోర్స్ పర్సన్లలను సంప్రదించి రుణ మేళాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రుణాలు పొందేందుకు సమస్యలు ఉత్పన్నమయితే మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా సిబ్బందిని సంప్రదించి తమ సమ్యలను పరిష్కరించుకుని రుణాలను అందుకుని ప్రయోజనం పొందాలని కమీషనర్ సూచించారు. రుణాలు పొందిన వీధి వ్యాపారులు వారి లావాదేవీలను డిజిటల్ రూపంలో నిర్వహిస్తే నగదు ప్రోత్సాహకాలు నెలకు రూ.150 అందుకునే అవకాశం ఉంటుందన్నారు.

### ఐఐటిహెచ్‌లో వర్క్‌షాప్ ప్రారంభం

**సంగారెడ్డి బ్యూరో మే 1,ప్రభాతవార్త:**

టెక్నాలజి విజన్ 2047 పత్రాన్ని తయారు చేయడంలో భాగంగా రెండు రోజుల పాటు జరిగి వర్క్‌షాప్ సోమవారం సంగారెడ్డి సమీపంలోని ఐఐటిహెచ్‌లో ప్రారంభమైంది. టెక్నాలజి ఇన్‌ఫర్మేషన్ ఫోర్‌కాస్టింగ్ అండ్ అసెస్‌మెంట్ కౌన్సిల్ (టిఐఎఫ్ఎసి) సహకారంతో భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం (డిఎస్‌టి) ఆధ్వర్యంలో వర్క్‌రషాపు ప్రారంభమైంది.సమావేశంలో పాల్గోన్న నిపుణులు,వక్తలు మాట్లాడుతూ ఇది దేశం యెక్క సమగ్ర అబివృద్ది మరియు దాని భవిష్య త్ సాంకేతిక అవసరాలను ఎదుర్కోంటున్న దీర్ఘకాలిక సవాళ్ళను గుర్తించడమే కాకుండా సాంకేతిక స్వాతంత్ర్యం దిశగా ఆడుగులు వేస్తుందని అన్నారు. దాదాపు 50నిపుణులు, రెండు వందల మంది విధ్యార్థులు ఈవర్క్‌షాపులో పాల్గోంటారని వారు తెలిపారు. కార్యాక్రమంలో ఐఐటిహెచ్ డైరెక్టర్ ప్రోపెసర్ బిఎస్ మూర్తి, ప్రిన్సిపల్ సెక్రెటకి జయేష్ రంజన్,సైన్స్ టెక్నాలజి కార్యాదర్శి డాక్టర్ ఎస్. చంద్రశేఖర్,టిఐఎఫ్ఎసి ఎడి ప్రోఫెసర్ ప్రదీప్ శ్రీవాస్తవ,డాక్టర్ గౌతమ్ గోస్వామీ తదితరులు పాల్గోన్నారు.

### ప్రజా సంక్షేమమే బిఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయం

**కొహేడ, మే 1, ప్రభాతవార్త :** పేద కుటుంబాలకు అర్థిక సహాయం అందించి అదుకుంటున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వామని పిఎసిఎస్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు అన్నారు. కొహేడ మంల కేంద్రంలో సోమవారం సిఎం రిలిఫ్ ఫండ్ లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. పేదలకు సిఎం రిలిఫ్ ఫండ్ వరం లాంటిందన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఎం.డి.అబ్దుల్ ఖదీర్, జాలిగం శంకర్, బండ వెంకటస్వామి, యాద అశోక్, నరేందర్‌రావు, పేర్యాల లక్ష్మన్‌రావు తదితరులు పాల్గొన్నారు.